ప్రజాశక్తి

శనివారం 19 నవంబర్ 2022 8 పేజీలు





గుంటూరు పల్నాడు

పోరు నాదానికి ఉద్యమ గడ్డ వేదిక

- ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలకు సర్వం సిద్ధం
- రైతు సమస్యలపై నేడు, రేపు చర్చ
- వ్యవసాయ రంగ సంక్షోభం, మద్దతు ధరల చట్టంపై సదస్సు
- రైతు ఉద్యమాలకు పోరాట గడ్డ ఉమ్మడి గుంటూరు జిల్లా



కౌన్సిల్ సమావేశాలు నిర్వహించే పిఎల్ రావు భవన్ వద్ద ఏర్పాట్లలో కార్యకర్తలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

దేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలు శని, ఆదివారాల్లో గుంటూరులో నిర్వహించనున్నారు. సమావేశాలకు 29 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరవుతున్నారు. గుంటూరు బ్రాడీపేటలోని పిఎల్ రావు భవన్‌లోని కొరటాల సత్యన్నారాయణ హాలులో శని, ఆదివారాల్లో కౌన్సిల్ సమావేశాలు జరగనున్నాయి. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 'వ్యవసాయరంగ సంక్షోభం – మద్దతు ధరల చట్టం – ప్రభుత్వ విధానాలు' అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. సదస్సుకు ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అధ్యక్షత వహిస్తారు. ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి హన్నన్ మొల్లా, అధ్యక్షులు అశోక్ ధావలే, సహాయ కార్యదర్శి విజ్జుకృష్ణన్, కోశాధికారి కృష్ణప్రసాద్ ప్రసంగిస్తారు. కౌన్సిల్ సమావేశాలకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తవగా వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు గుంటూరు చేరుకున్నారు.

రైతు ఉద్యమాలకు పోరాట గడ్డ అయిన ఉమ్మడి గుంటూరు జిల్లా 1922లోనే ఎపి రైతు సంఘం ఏర్పడింది. తరువాత అనేక ఉద్యమాల ద్వారా ప్రత్యామ్నాయ విధానాల అమలుకు, వ్యవసాయాన్ని లాభసాటి చేయాలన్న లక్ష్యంతో రైతు సంఘం నిత్యం ఉద్యమిస్తోంది. రాష్ట్ర రైతు సంఘం 1928లో గుంటూరు జిల్లాలోనే ఏర్పాటు చేయగా 1936లో ఎఐకెఎస్ ఆవిర్భవించింది. గుంటూరు జిల్లాకు చెందిన ఆచార్య ఎన్‌జిరంగా ఆల్ ఇండియా అధ్యక్షులుగా వ్యవహరించారు.

ఉమ్మడి జిల్లాలో 70 శాతం 2లో

బిజెపి విధానాలతో సంక్షోభంలోకి వ్యవసాయం

- నేడు గుంటూరులో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి
- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు

5 లో



టిజెపిఎస్ కాలేజీలోని పోలింగ్ కేంద్రంలో సిబ్బందితో మాట్లాడుతున్న ముకేష్ కుమార్ మీనా

ఓట్ల తొలగింపులో నిబంధనలు పాటించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

ఓటర్ల జాబితాలో 18 నుంచి 19 ఏళ్ల వారిని చేర్పించి, అనర్హత ఓట్లను నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం తొలగించాలని, అరోగ్యకరమైన ఓటర్ల జాబితాను తయారు చేసేలా ఈఆర్వోలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర ప్రభుత్వ ఇఒ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా ఆదేశించారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో శుక్రవారం పర్యటించిన ఆయన ఆయా జిల్లాల కలెక్టరేట్లలో అధికారులతో సమీక్షించారు. గుంటూరు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జేసీ రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టరు గీతాంజలిశర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై ఇఆర్వోలు, ఏఈఆర్వోలతో సమీక్షించారు. పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ శివశంకర్ లోతోటి అధ్యక్షతన సమీక్షించారు. ఓటర్లు, ప్రీ రివిజన్ కార్యక్రమాలను ముఖేష్ కుమార్ మీనాకు అధికారులు వివరించారు. అనంతరం ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ విద్యా సంస్థలను 2లో

ప్రభుత్వ భూములు కబ్జా

- లే అవుట్లు వేసి ప్లాట్లు విక్రయాలు
- వెంగళాయపాలెంలో భూ ఆక్రమణలపై ఎమ్మెల్యే ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రూరల్ మండలంలోని ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున ఆక్రమణకు గురవుతున్నాయి. అధికార పార్టీ నేతలే ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. చుక్కల భూములు, అసైన్డ్ భూములు ఆక్రమించి, ప్లాట్లు వేసి ఏకంగా విక్రయాలు చేపట్టారు. ఆక్రమణలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుచరిత జిల్లా కలెక్టర్‌కు లేఖ రాయటం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. కాగా ఆర్‌డిఒ ఆదేశాల మేరకు శుక్రవారం పశ్చిమ తహశీల్దారు సాంబశివరావు, తన సిబ్బందితో వెళ్లి ఆక్రమణలు తొలగించారు. గత నెల 30న జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే రాసిన లేఖ ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. దీని ప్రకారం గుంటూరు రూరల్ మండలం పరిధిలోని, అంకిరెడ్డిపాలెం రెవెన్యూ గ్రామ పరిధి, వెంగళాయపాలెం గ్రామ పంచాయతీలో సర్వే నెంబర్ 1226, 1225-1, 1225-2, 934-ఎ-1డిలో 2.06 ఎకరాలు (చుక్కల భూమి, అసైన్డ్), 1213లో 3.76 ఎకరాలు (వాగు పోరంబోకు), 1214లో 0.44 సెంట్లు (వాగు పోరంబోకు), 1216 డి-సిలో 0.67 సెంట్లు (వాగు పోరంబోకు) భూములు ఆక్రమణకు గురయ్యాయి. ఆ ప్రభుత్వ భూములను ఆక్రమంగా ఆక్రమించుకొని, ఆయా భూముల్లో అనుమతులేమీ పొందకుండానే అక్రమ లే అవుట్ ఏర్పాటు చేసి, ప్లాట్లు అమ్ముకుంటున్నారు. గతంలో పశ్చిమ మండల తహశీల్దారు ఆయా ఈ భూ ఆక్రమణదారులకు నోటీసులు కూడా ఇచ్చారు. ఇది ప్రభుత్వ భూమి అని తెలిసే విధంగా సదరు భూముల్లో బ్యానర్లు ఏర్పాటు చేశారు. అయినా ఆక్రమణదారులు వాటిని తొలగించి, తిరిగి మళ్లీ స్థలాలు విక్రయించటం ప్రారంభించారు. ఈ విషయాలపై అధికారులకు పలుమార్లు తెలియజేసినా చర్యలేమీ తీసుకోలేదని ఎమ్మెల్యే తన లేఖలో పేర్కొనటం గమనార్హం. కలెక్టర్‌కు ఎమ్మెల్యే లేఖ రాసిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. శుక్రవారం ఆయా ఆక్రమణలను, లే అవుట్లలో ఆక్రమణదారులు ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను తొలగించి, ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేశారు.



వివరాలు వెల్లడిస్తున్న ఆహ్వాన సంఘం కార్యదర్శి వై.రాధాకృష్ణ తదితరులు

కౌలురైతుల సమస్యలపై నిర్విరామ పోరాటం

- రేపటి నుండి కౌలురైతు సంఘం రాష్ట్ర మహాసభ
- తొలిరోజున కౌల్దార్లతో ర్యాలీ, బహిరంగ సభ
- జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం పిలుపు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం కౌలురైతు సంఘం నిర్విరామ పోరాటాలు చేస్తోందని, ఈ నేపథ్యంలో ఈ నెల 20, 21, 22 తేదీల్లో సంఘం రాష్ట్ర 3వ మహాసభ స్థానిక గ్రాండ్ వెంకటేష్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆహ్వాన సంఘం కార్యదర్శి వై.రాధాకృష్ణ తెలిపారు. స్థానిక పండరిపురంలోని ఏలూరు సిద్ధయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మహాసభలో వివిధ సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలు, పోరాటాలపై నిర్ణయం తీసుకుంటామని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. మొదటి రోజైన 20వ తేదీన కళామందిర్ సెంటర్‌లో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో నాటక, నృత్య ప్రదర్శనలు, పాటల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, రెండవ రోజు సాయంత్రం నాలుగు గంటలకు గ్రాండ్ వెంకటేష్ కళ్యాణ మండపంలో (కామ్రేడ్ చేబ్రోలు భాస్కరరావు నగర్, కామ్రేడ్ శివరామయ్య ప్రాంగణం) జెండావిష్కరణ, అనంతరం ప్రతినిధుల సభ ప్రారంభం అవుతుందని వివరించారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు 2లో

అమరావతిలో 'ఆకలి కేకలు'

- పారిశుధ్య కార్మికుల నిరాహార దీక్ష
- పొమ్మనకుండ ప్రభుత్వం పొగపెడుతోంది : సిహెచ్ బాబూరావు

వార్త మెయిన్‌లో

గర్భిణుల నమోదును వేగవంతం చేయండి

పల్నాడు జిల్లా వైద్యాధికారి ఆదేశం - డెంగీ కేసు నమోదైన కుటుంబానికి సందర్శన

2 లో



బిజెపి, వైసిపిని ఓడించేందుకు ప్రతిపక్షాలు కలవాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి - మాచర్ల

బిజెపి, వైసిపిలను ఓడించేందుకు ఇతర రాజకీయ పార్టీలు అన్ని ఐక్యంగా పోటీ చేయాల్సిన అసరం ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం పట్టని మాఫియా ప్రభుత్వాలను సాగనంపేందుకు ప్రజలు సిద్ధమవ్వాలని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు పతనం అంచున ఉన్నాయని అన్నారు. ఈ మాఫియా ప్రభుత్వాల వల్ల ప్రతి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతోందని, బస్ చార్జీలు, కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు, చెత్త పన్ను, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు, కూరగాయల ధరలు, పప్పులు, వంటనూనె లాంటి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. ప్రతిపక్షాలపై దాడులు, కేసులతో బెదిరిస్తున్నారని, ఈ నేపథ్యంలో ప్రతి పక్ష పార్టీలు వీలైనంత త్వరగా ఐక్య కూటమిగా ఏర్పడాలని చెప్పారు. సమావేశంలో నాయకులు షేక్ బాబు, జివి సత్యనారాయణ, టి.శ్రీనివాసరావు, సిహెచ్.వెంకటేశ్వర్లు, యువజన సంఘ నాయకులు శివఅర్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

మాచర్ల నుండి పలు రైలు సర్వీసులు రద్దు

ప్రజాశక్తి - మాచర్ల



మాచర్ల మీదుగా ప్రతిరోజూ రాక పోకలు సాగించే పలు రైళ్లను శుక్రవారం నుండి రద్దు చేశారు. మాచర్ల నుండి సాయంత్రం 4.30కు గుంటూరు వెళ్లే రైలు సర్వీసు, గుంటూరు నుండి సాయంత్రం 5 గంటలకు బయలుదేరే రైలు సర్వీసులు మాత్రమే నడుస్తున్నాయి. మాచర్ల-విజయవాడ-మాచర్ల, మాచర్ల - నడికూడి-మాచర్ల రైలు సర్వీసులు రద్దయ్యాయి. తిరిగి అన్ని సర్వీసులు ఈ నెల 21 నుండి నడుపుతామని అధికారులు తెలిపారు.

పరిశ్రమలు పెడతామంటే సదుపాయాలు..

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

గురజాలను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుమ్మలచెరువులో శ్రీ చక్రసిమెంట్, చెట్టినాడ్ సిమెంట్ ప్యాక్టరీని రోడ్డును శుక్రవారం ఆయన పరిశీలించారు. పరిశ్రమల ఏర్పాటు కోసం నియోజకవర్గంలోకి ఎవరైనా రావొచ్చని, అందుకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ చక్రవర్తి, అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణం, పరిసర గ్రామాల పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ డిప్యూటి ఇఇ ఎ.రామయ్య తెలిపారు. 33 కెవి వెల్దుర్తి, సాగర్ ఫీడర్స్ పరిధిలో లైన్స్ నిర్వహణ మరమ్మతులు, పాత పింగాణి ఇన్సులేటర్స్ తీసి కొత్త పాలిమర్ ఇన్సులేటర్స్ మార్చటం తదితర పనులు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పట్టణ పరిధిలో రింగురోడ్డు, సాగర్ రోడ్డు, శ్రీశైలం రహదారి, ఓల్డ్ టౌన్, వినాయకుని గుట్ట ఏరియా, రూరల్ పరిధిలో మండాది, జమ్మలమడక, తాళ్లపల్లి, ద్వారకాపురి, సాగర్ సబ్‌స్టేషన్స్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

గర్భిణుల నమోదును వేగవంతం చేయండి

పల్నాడు జిల్లా వైద్యాధికారి ఆదేశం - డెంగీ కేసు నమోదైన కుటుంబానికి సందర్శన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గర్భిణుల నమోదును వేగవంతం చేయాలని ఆరోగ్య సిబ్బందిని పల్నాడు జిల్లా వైద్యాధికారి శోభారాణి ఆదేశించారు. సత్తెనపల్లి మండలం నందిగామ పంచాయతీ పరిధిలోని రామకష్ణాపురంలోని డెంగీ నమోదైన ఇంటిని జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్‌తో కలిసి ఆమె శుక్రవారం సందర్శించారు. డెంగీ బారినపడిన బాలుడు మన్నెం భానుప్రకాష్ ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఇంటి పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటంవల్ల డెంగీ, మలేరియా తదితర ప్రాణాంతకమైన వ్యాధులు సక్రమిస్తాని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మండల మలేరియా సబ్ యునిట్ అధికారి బేగ్, సిహెచ్ఓ సీతారావమ్మ, ఎంపిహెచ్ఇఒ ఖధీర్, హెచ్‌వి సంపూర్ణదేవి, నందిగామ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



రామకృష్ణాపురంలో డెంగీ నమోదైన ఇంటిని పరిశీలించిన డియంహెచ్ఓ శోభారాణి

పోరు నాదానికి ఉద్యమ గడ్డ వేదిక

(మొదటి పేజీ తరువాయి)

మంది ప్రజలు వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారు. వరి, మొక్కజొన్న, పసుపు, పత్తి, మిర్చి, పండ్ల తోటలు, కూరగాయల సాగు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. పాడి పరిశ్రమలో జిల్లా రాష్ట్రంలోనే ముందుంది. వ్యవసాయ అనుబంధ రంగాలైన ఫ్రౌల్టీ, కాటన్, స్పిన్నింగ్, మిల్లులు, వ్యవసాయ రంగం ద్వారానే అందిస్తున్నారు. వ్యవసాయానికి, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు, వాణిజ్య పంటలకు అంతర్జాతీయ మార్కెట్‌లో గుంటూరు జిల్లాకు ప్రత్యేకత ఉంది. సహజ వనరులు, మానవ వనరులు జిల్లాలో అధికంగా ఉన్నాయి. అయితే వ్యవసాయం గత కొన్ని ఏళ్లుగా సమస్యల వలయంలో చిక్కుకుంది. పెట్టుబడులు పెరిగాయి. ప్రకృతి వైపరీత్యాలకు పలు రకాల తెగుళ్ల పైర్లను కబళిస్తున్నాయి. తగిన దిగుబడులు రావడం లేదు. దిగుబడి వస్తే ధర ఉండటంలేదు. దీంతో నష్టాల సాగుతో రైతులు అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారు. చిన్న, సన్నకారు, కౌలు రైతులు దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరోవైపు కరోనా లాక్‌డౌన్ సమయంలోనూ ఉమ్మడి గుంటూరు జిల్లా రైతులు ప్రాణాలను సైతం లెక్కచేయక ఆహార ఉత్పత్తుల ద్వారా సమాజానికి ఎంతో దోహదం చేశారు.

రాష్ట్రంలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 10 లక్షల ఎకరాల భూమి ఖాళీగా ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే 2 లక్షల ఎకరాల భూమి ఎటువంటి పంటలు వేయకుండా ఖాళీగా ఉంచారు. సాగుకు రైతులు దూరమైతే భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. గతేడాది మిర్చి, పత్తిరైతులు కూడా తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారు. తెగుళ్ల ప్రభావంతో రెండు లక్షల ఎకరాల్లో మిర్చి పంటకు నష్టం వాటిల్లింది. పత్తికి గులాబి పురుగు ప్రభావం, ధరలు లేకపోవడంతో గతేడాది సాగు విస్తీర్ణాన్ని తగ్గించారు. మిర్చికి ధర ఉందని భావించి సాగు చేస్తే తామర తెగులుతో తుడిచి పెట్టుకుపోయింది. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల మాయాజాలం, ప్రభుత్వ ఆంక్షలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కనీస మద్ధతు ధర లభించడం లేదు. గత కొన్నేళ్లుగా ఏటా ఏదో ఒక సమస్యతో ప్రధాన పంటలు సాగు చేస్తున్న రైతులంతా మద్దతు ధరలు దక్కక నష్టాల పాలవుతున్నారు.

ఈ నేపథ్యంలో గుంటూరులో జరుగుతున్న ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలలో రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించనున్నారు. మద్దతు ధరపై పార్లమెంటులో చట్టం తేవాలనే డిమాండ్‌పై ఎఐకెఎస్ చేస్తున్న పోరాటంలో భాగంగా రానున్న కాలంలో చేయనున్న ఉద్యమాలపై జాతీయ కౌన్సిల్ మహాసభలో చర్చించనున్నారు. కౌన్సిల్ సమావేశాలకు ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, అధ్యక్షులుగా ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాల్‌రావు, ప్రధాన కార్యదర్శిగా కంచుమాటి అజయ్‌కుమార్, కార్యదర్శిగా జొన్నా శివశంకర్, ఉపాధ్యక్షులుగా పాశం రామారావు, కోశాధికారిగా ములాకా శివసాంబిరెడ్డి వ్యవహరిస్తున్నారు.

కౌలురైతుల సమస్యలపై నిర్విరామ పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌ఆర్‌టి సెంటర్ నుంచి కళామందిర్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన, 5 గంటలకు కామ్రేడ్ ఆదినారాయణ సభా వేదికపై బహిరంగ సభ ఉంటుందని అన్నారు. ఎఐకెఎస్ జాతీయ సహాయ కార్యదర్శి విజూకృష్ణన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు ప్రసంగిస్తారని తెలిపారు. కౌలురైతులు పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఇందుకోసం ప్రజానాట్య మండలి కళాకారుల ద్వారా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టినట్లు చెప్పారు. సమావేశంలో నాయకులు ఎ.సుబ్బారావు, బి.శంకర్రావు, పి.వెంకటేశ్వర్లు, టి.కోటేశ్వరరావు, ఎస్.లూథర్,షేక్ సుభాని, ఎస్.ఆంజనేయులు, ఎస్.ఆంజనేయ నాయక్, ఎం.విలన్స్ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఆటో ప్రచారం

ప్రజాశక్తి - రొంపిచర్ల

కౌలు రైతుల సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం కోసం మండలంలోని నల్లగార్లపాడు, మాచవరం, విప్పర్ల, రెడ్డిపాలెం, సంతగుడిపాడు, బుచ్చి పాపన్నపాలెం, గోగులపాడు, రొంపిచర్ల, అలవాల, అచ్చయ్యపాలెం, తురుమెళ్ల, సుబ్బయ్యపాలెం, వడ్లమూడివారిపాలెం గ్రామాల్లో శుక్రవారం ఆటో ప్రచారం నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ వ్యవసాయం గిట్టుబాటు కాక కౌలురైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. అప్పుల్ల కూరుకుపోయిన వీరిని రుణవిముక్తులను చేయాలని, భూయజమాని సంతకంతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులు, పంట రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పంటలకు కేరళ తరహాలో మద్దతు ధరలు అమలు చేయాలని, రైతు భరోసాను కౌల్దార్లకు వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బి.నాగేశ్వరరావు, కె.నాగేశ్వరరావు, బి.బాలకోటయ్య పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

గ్రామాలని అభివద్ధి చేస్తాం : బొల్లా

ప్రజాశక్తి - వినుకొండ

గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. బొల్లాపల్లి మండలంలోని కనుమలచెరువు సచివాలయ పరిధిలోని బ్రిడ్జి తండా, సంగం కడుముల చెరువు గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై స్థానికులతో మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా అర్హథ ఉన్నవారందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ఈ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి బి.గురవయ్య, జెడ్‌పిటిసి బి.కృష్ణనాయక్, వైసిపి మండల కన్వీనర్ రాజయ్య, జిడిసిసిబి డైరెక్టర్ గోవింద్ నాయక్, నాయకులు కోటేశ్వరరావు, సర్పంచ్, ఎంపిటిసి పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపులో నిబంధనలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

సమన్వం చేసుకొని, ఇంటర్ ఆపై తరగతుల విద్యార్థుల వివరాలు సేకరించి, ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వికలాంగులు, ట్రాన్స్ జెండర్స్, హోమ్ లెస్ పీపుల్స్ , దీర్ఘకాలిక రోగులు, అనాధాశ్రమాల్లోని వద్దులు, సెక్స్ వర్కర్స్, గిరిజన తెగలకు ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చనిపోయిన వారి ఓట్లు తొలగింపునకు మరణ ధ్రువపత్రం తప్పనిసరిగా జత చేయాలని స్పష్టం చేశ్యారు. తాత్కాలికంగా కొద్ది నెలలు వలస వెళ్లిన వారి ఓట్లు తొలగించకూడదని, ఉద్యోగ రీత్యా, పెళ్లిళ్ల చేసుకొని వెళ్లిన వారివి, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారి ఓట్లను నిబంధనలు పాటిస్తూ తొలగించాలని చెప్పారు. ఈపీ రేషియో హెచ్చుతగ్గులు ఉన్నచోట సమంజసంగా ఉండేలా ఈఆర్వోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ జనాభా లెక్కలను అనుసరించి ఓటర్ల జాబితా నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం తయారు చేయాలని, 2022 -23 అంచనా జనాభా లెక్కలు ఆధారంగా సగటున ఓటర్ల సంఖ్య 726 ఉండాలని చెప్పారు. అంతకు మించితే క్షేత్రస్థాయిలో మళ్లీ పరిశీలించి మార్పులు, చేర్పులు చేయాలన్నారు. సమావేశంలో గుంటూరు జిల్లా డిఆర్ఒ కె.చంద్రశేఖరరావు, డిప్యూటీ కలెక్టర్లు శేషశ్రీ, మోవిడి వాణి, పల్నాడు జిల్లా డిఆర్ఒ వినాయకం, ఏవో అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లు సందర్శన..

తాడికొండ నియోజకవర్గంలోని ఫిరంగిపురం మండలం అమీనాబాద్‌లో మండల పరిషత్ ఎలిమెంటరీ ఉర్దూ స్కూల్‌లోని 189వ పోలింగ్ స్టేషన్‌ను, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, టీజేపీఎస్ కళాశాలలోని 58, 49 పోలింగ్ స్టేషన్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి పరిశీలించారు. అమీనాబాద్‌లో ముకేష్ కుమార్ మీనా విలేకరులతో మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీలో బూత్ లెవల్ అధికారి ప్రధాన వ్యక్తి అని, ఎస్ఎస్ఆర్ 2023 ఓటర్ల జాబితా కు సంబంధించి క్షేత్రస్థాయిలో బిఎల్ఓల పనితీరును పరిశీలిస్తున్నామని అన్నారు. ఓటు హక్కు కోసం డిసెంబర్ చివరి వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం వుందని, అర్హతున్న వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి జనవరిలో ప్రచురించే తుది ఓటర్ల జాబితాలో చేరుస్తారని చెప్పారు.

రిజర్వేషన్లపై పున:పరిశీలించాలి

ఒబిసి కులగణన జరగాలి: బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు

21న కలెక్టరేట్ల వద్ద ధర్నాలకు పిలుపు

ప్రజాశక్తి-తెనాలి : రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, ఫలితంగా బీసీలు అన్ని విధాలా నష్టపోతున్నారని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలిపారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని కన్వెన్షన్‌లో శుక్రవారం తెనాలి, వేమూరు మండలాల బీసీ సంక్షేమ సంఘం నాయకుల సమావేశం జిరిగింది. కేసన శంకరరావు మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో విధంగా స్పందించటం రాజకీయ పార్టీలకు పరిపాటిగా మారిందని, కేవలం బీసిలను ఓటు బ్యాంకులగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలంలో ఓబిసి కులగణన జరిగిందని, తదుపరి 70 ఏళ్ళ పాలనలో ఓబిసి కులగణన జరగక పోవటంతో ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారన్నది స్పష్టత లేదన్నారు. ఫలితంగా రిజర్వేషన్ ఫలాలను పొందలేకపోతున్నామన్నారు. కులగణన పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్ని సార్లు విన్నవించినా పెడచెవిన పెడుతన్నాయన్నారు. ముఖ్యంగా అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్‌ను కేంద్రప్రభుత్వం కల్పించిందని, అయితే గతంలో సుప్రీంకోర్టులో పది మంది న్యాయమూర్తులు, హైకోర్టులో తొమ్మిది మంది న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పుకు భిన్నంగా కేంద్రం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఫలితంగా విద్య, ఉద్యోగాలు, పదోన్నతులు, రాజకీయ రంగాల్లో దామాషా ప్రకారం వాటా పొందలేకపోతున్నారన్నారు. దీనికి నిరసనగా కలక్టరేట్ల వద్ద ఈనెల 21న ధర్నా, పట్టణాల్లో భారీ ర్యాలులు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు జొన్నాదుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేసన శంకరరావు, తదితరులు

నీటి గుంటలో పడి ఎద్దు, యజమాని మృతి

ప్రజాశక్తి - క్రోసూరు: ప్రమాదవశాత్తు ఎద్దు, దాని యజమానిమృతి చెందిన సంఘటన మండలంలోని ఎర్రబాలెంలో జరిగింది. ఇటుక బట్టీల తయారు చేసే స్థలానికి దగ్గరగా ఉన్న నీటి గుంటలో ప్రతిరోజు మాదిరిగానే ఎద్దులు దిగటం జరిగింది. ఆ గుంటలో నుండి ఎద్దులు పైకెక్కించే క్రమంలో పెద్ద కుంటలో ప్రమాదవశాత్తు పడ్డాయి. ఒక ఎద్దు పైకి ఎక్కగా రెండోది కుంటలో పడిపోయింది. దానితోపాటు యజమాని తిమ్మిశెట్టి శ్రీనివాసరావు కూడా కుంటలోకి జారి పోయాడు. ఈ ఘటనలో ఎద్దు, యజమాని మృతి చెందారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.మృతుడికి భార్య తో పాటు ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు. పోలీసులు ఫైర్ సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టి వెలికి తీశారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





మద్యం విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

పొన్నూరు మండలంలోని మునుకుదురు గ్రామంలో కె. రఘు అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారంతో అతన్ని గురువారం అరెస్ట్ చేశారు. పొన్నూరు సెబ్ ఎసై గీతిక తన సిబ్బందితో దాడి చేసి కె. రఘును అదుపులో తీసు కున్నారు. తొమ్మిది మద్యం సీసాలను స్వాధీనం చేసు కున్నారు. ఎస్సై గీతిక మాట్లాడుతూ ఆక్రమంగా మద్యం నిల్వ ఉంచి అమ్మకాలు జరపడం నేరమన్నారు.. ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు.



హత్య కేసులో నిందితుడి అరెస్ట్

ప్రజాశక్తి-తెనాలి: భార్యను క్రూరంగా హతమార్చిన కేసులో నిందితుడైన భర్తను టూటౌన్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో డిఎస్పీ కె.స్రవంతిరాయ్ వెల్లడించిన వివరాల ప్రకారం నాజరుపేటలో నివాసముండే కాకర్ల వెంకట కోటయ్య లారీ డ్రైవర్. భార్య స్వాతి(34) పట్టణంలోని బ్యూటీ పార్లర్ నిర్వహిస్తోంది. 18 ఏళ్ళ క్రితం వివా హమైన వీరికి ఇరువురు కుమారులున్నారు. భార్య ప్రవర్తనపై వెంకటకోటయ్య నిత్యం అనుమానిస్తూ వేదిస్తుండేవాడు. ఈ క్రమంలో ఈనెల 15 రాత్రి స్వాతిని తీవ్రంగా కొట్టడంతో ఆమె పట్టణంలోనే ఉన్న తండ్రికి సమాచారం ఇవ్వటంతో, ఆయన వచ్చి స్వాతిని పుట్టంటికి తీసుకెళ్ళాడు. గతంలోనూ వీరిద్దరి మద్య ఇలాగే గొడవలు జరగుతుండేవి. పుట్టింటి నుంచే బ్యూటీ పార్లర్లకు వస్తున్న స్వాతిని గురువారం మద్యా హ్నం పార్లర్‌కు వెళ్ళి ఆమెన వెంకటకోటయ్య కలిశాడు. తన ప్రవర్తన మార్చుకోవాలని, ఇంటికి వచ్చేయాలని చెప్పాడు. ఈ విషయంలో వారిద్దరి మద్య వాదోప వాదాలు జరిగాయి. ఆగ్రహించిన వెంకట కోటయ్య పథకం ప్రకారం తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమెపై దాడి చేసి హతమార్చి, ఆమె పై పూలదండలు ఉంచి, అక్కడి నుంచి ఇంటికి వెళ్ళాడు. కుమారుడికి కూడా విషయం చెప్పి అక్కడి నుంచి నేరుగా విఆర్వో ద్వారా పోలీసులకు లొంగిపోయాడు. దీనిపై స్వాతి తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శుక్రవారం నిందితుడిని కోర్టుకు హాజరు పరిచారు. కేవలం ఆనుమానం, వేదింపులే హత్యకు దారితీశాయని డిఎస్పీ చెప్పారు.సమావేశంలో సిఐ వెంకటరావు సిబ్బంది పాల్గొన్నారు.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి :	21,924
మిర్చి ఎగుమతి :	23,195
మిర్చి నిల్వ :	8,959

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10,000 - 26,000
నెం.5	15,000 - 23,000
273	22,000 - 27,500
341	16,000 - 26,000
4884	16,000 - 21,500
నాన్ ఎసి	
తేజ	8,500 - 24,000
బడిగి	16,000 - 28,000
దేవనూరు డీలక్స్	18,000 - 19,000
తాలుకాయలు	4,500 - 13,500
ఎసి	
334	19,000 - 26,000
నెం.5	26,500 - 27,000
341	15,000 - 26,000
4884	20,000 - 21,000
తేజ	11,000 - 23,000
బడిగి	17,000- 26,800
దేవనూరు డీలక్స్	20,000 - 20,000
తాలుకాయలు	5,000- 12,000

చేబ్రోలు పోలీస్ స్టేషన్ సందర్శించిన తెనాలి డీఎస్పీ

ప్రజాశక్తి - చేబ్రోలు: చేబ్రోలు పోలీస్ స్టేషన్‌ను తెనాలి డీఎస్పీ కె స్రవంతి రాయ్, డిఎస్పి కార్యాలయ సిబ్బంది శుక్రవారం సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం డీఎస్పీ స్రవంతి రాయ్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో సమర్ధవంతమైన పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారని ప్రజా శ్రేయస్సు కొరకు ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ఎల్లవేళలా శాంతిభద్రతల విషయంలో సమర్ధవంతమైన సేవలను అందించాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ ను పరిరక్షిస్తూ ప్రజలకు సేవలందించి మండలంలో ప్రశాంత వాతావరణ వుండే విధంగా చేబ్రోలు పోలీసులు అందిస్తున్న సేవలను అభినంద నీయమన్నారు.కార్యక్రమంలో యస్ఐ వై సత్యనారాయణ,యస్ఐ జి వెంకటాద్రి, డిఎస్పి కార్యాలయం సిబ్బంది,చేబ్రోలు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీ కొట్టి ద్విచక్రవాహనదారుడి మృతి

ప్రజాశక్తి- రాజుపాలెం: ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మతి చెందిన సంఘటన మండలంలోనీ కొండమోడు ముచి కంద ఆశ్రమ సమీపంలో చోటుచేసుకుంది. స్థాని కులు తెలిపిన వివరాల ప్రకారం కోట నేమలిపురి గ్రామానికి చెందిన గాదే నాగిరెడ్డి (55) శుక్రవారం పొలం పనులు ముగించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో నంది రాజు పాలెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ వ్యవసాయ కూలీలతో కొండమోడు నుండి ద్విచక్ర వాహనంపై స్వ గ్రామానికి తిరిగి వస్తుండగా ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో తలకు బలమైన గాయాలవడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ సం ఘటనపై రాజుపాలెం ఎస్సై మహమ్మద్ షఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నిందితులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

దళిత యువతిపై లైంగిక దాడి చేసి, కులం పేరుతో దూషించిన గుంటూరుకు చెందిన కోవెలమూడి సాంబయ్య ను, అతని భార్యను, కూతురు ను వెంటనే అరెస్టు చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల జాన్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పెదకూర పాడులో విలేకరులతో మాట్లాడుతూ నిందితులను అరెస్ట్ చేసి అట్రాసిటీ ప్రకారం వారికి లబ్ధిని అందజేయాలని కోరారు. ఆమె అనాథ అని, జీవనభృతి కోసం ఉద్యోగం, పునరావాసం కోసం ఇల్లు, అర ఎకరం వ్యవసాయ భూమి అందించాలని కోరారు.

దగ్ధమైన ఇంటిని పరిశీలించిన నాయకులు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలో చెంఘిజ్ ఖాన్ పేట లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కటకం శెట్టి నాగేశ్వరావు ఇల్లు అగ్నికి ఆహుతి అయింది. జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజ రమేష్, మండల అధ్యక్షులు గల్లా వెంకట్రావు, మేకల రామారావు, హనుమంతరావు బాధి పరిశీలించి వారికి ధైర్యం చెప్పిన

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No.72/2018

Between:
సయ్యద్ బాజీబి ...వాది
మరియు
షైక్ జహరున్నీస బేగం(మరియు 8 మంది) ...ప్రతివాదులు

7వ ప్రతివాది: గడ్డిపాటి లక్ష్మీ శేఖర బాబు, S/o నరసింహారావు, వయసు సం।। 61 లు, నివాసము: డోర్ నెం.4-3-17/సి, లైబ్రరీ రోడ్, ఐతానగర్, తెనాలి, తెనాలి టౌన్, తెనాలి మండలం, తెనాలి JCJC గుంటూరు జిల్లా.

పై నంబరు దావాలో పరిహారములు కోరుచూ వాది భాగ పంపిణి దావా దాఖలు చేయగా సదరు దావాలోని వాది, 7 వ ప్రతివాదికి గాను శ్రీ కోర్టువారి ద్వారా దావాసమన్లు పంపినను 7వ ప్రతివాది గ్రామములో ఉండికూడా సమన్ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు 7 వ ప్రతివాదిపై శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ సర్వీసెస్ పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియచేయమని ది.24-11-2022 నాటికి శ్రీ కోర్టు వారు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు పగలు ఉ।।గం 10-30।।లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయముగా కాని లేదా వకీలు ద్వారా కాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షములో తీర్మానించబడును.

శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో

వాయిదా తేది:24-11-2022
పొన్నూరు,
ది.18-11-2022

ఇట్లు
శ్రీ ఎస్.మునిపల్లి,
వాది తరఫు న్యాయవాది, రేపల్లె.

వేలం ప్రకటన

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సీనియర్ సివిల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

E.P. No. 82/2019 in O.S. No. 288/2015

బిట్వీన్ :
కొడాలి నాగేశ్వరరావు .... డి. హెచ్.ఆర్.
ఎదిరి
దొప్పలపూడి చౌదరి ...... జె.డి.ఆర్.

పై నెంబరు గల డిక్రీ హోల్డర్ తనకు రావలసిన డిక్రీ బాకీ వసూలుకు జె.డి.ఆర్. తాలూకు క్రింద తెలిపిన ఇ.పి. షెడ్యూలు దాఖల జప్తుచేసిన స్థిరాస్థిని వేలం వేయుట ద్వారా వసూలు చేసుకొనుటకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు యిచ్చియున్నారు. కావున సదరు జె.డి.ఆర్. తాలూకు దిగువ ఇ.పి. షెడ్యూలు దాఖల స్థిరాస్థి ది. 6-12-2022న ఉదయం గం. 10-30 ని।।లకు పై కోర్టువారి ఎదుట బహిరంగముగా వేలం వేయబడునని యెల్లరకు తెలియజేయడమైనది.

షెడ్యూలు

Guntur District, Guntur Sub District, Guntur Municipal Corporation Area, Guntur City 3/2 Lane, Lakshmipuram, Guntur, Brodipet Municipal limits, Ward No. 37, T.S. No. 3/2 an extent of 505 sq.yds. site and the Richi Apartment therein bounded by : **East :** Property of Chillara Ravi Kumar & Others - 101-0 ft., **South :** Property of Gottipati Chowdary - 45-0 ft., **West :** Municipal Road - 101-0 ft., **North :** Municipal Road - 45-0 ft. within there boundaries in 505 sq.yds. or 422.26 sq.mts. site in which as undivided unspecified 1/9th share i.e.56-1/9 sq.yds. or 46-90 sq.mts. site and the flat bearing no. G3 in Richi Apartment bearing old door no. 5-89-8/A, New door no. W-4, 24-1-45.

వేలం వాయిదా తేది : 6-12-2022
డి. హెచ్.ఆర్. విలువ : 10,00000/-
అమీనా విలువ : 25,00000/-
ఎ. ఆంజనేయ ప్రసాదు, ఎన్. దుర్గాప్రసాదు
డి.హెచ్.ఆర్. తరఫు అడ్వకేట్స్

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింటు కృష్ణాజిల్లా, విజయవాడ, వించిపేట, ఫోర్‌మెన్ బంగ్లా దగ్గర, డోరు నెం. 8-33-49రు కాపురస్తుడు తేళ్ళ లూకాస్ గారి కుమారుడు తేళ్ళ రాజాచంద్రప్రసాద్ గారి వల్ల సంజాయిషీ పొంది ఇందువెంట యావన్మందికి తెలియజేయునది ఏమనగా :-

నా క్లయింటు తేళ్ళ రాజా చంద్రప్రసాద్ గారు ది. 07-12-2021వ తేదీన కృష్ణాజిల్లా, విజయవాడ సిటీ కాపురస్తురాలు అర్జా వెంకటేశ్వరరావు గారి కుమార్తెయున్నూ, గారపాటి అశోక్‌కుమార్ గారి భార్య యున్నూ అయిన అర్జా విజయలక్ష్మి గారి వద్ద నుండి ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్తిరాస్తిని క్రయం పొంది నా క్లయింటు పేరిటికి శ్రీ పెదకాకాని స.రి. వారి ఆఫీసులో ద.నెం. 11999/2021 రుగా రిజిష్టరు కాబడిన విక్రయ అగ్రిమెంటు కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజుగా రిజిష్టరు పొందియున్నారు. సదరు పై ఒరిజినల్ ద.నెం. 11999/2021 రు దస్తావేజు తాలూకు జిరాక్స్ కాపీతోపాటు దాని తాలూకు ఒరిజినల్ లింక్ డాక్యుమెంటు నెం. 2498/2022రు (యస్.ఆర్.ఓ., పెదకాకాని) గల దస్తావేజులను కవరులో పెట్టుకొని ది. 13-11-2022వ తేదీన ఉదయం 10 గం.లకు టోల్‌గేటు వద్ద గల సాయిబాబా గుడి వద్దకు వచ్చి ప్లాటును చూసుకొని అక్కడ నుండి శ్రీ సాయిబాబా గారి గుడి వద్దకు వెళ్ళి సదరు కవరును గుడిబయట పెట్టి దేవుని దర్శనము చేసుకొని సదరు కవరును అక్కడ మర్చిపోయి ఇంటికి వచ్చి చూసుకొనగా సదరు కవరు కనిపించకపోవుట వలన తిరిగి గుడి దగ్గరకు వెళ్ళి చూడగా సదరు దస్తావేజులతో వున్న కవరు కనిపించలేదు. నా క్లయింటు సదరు దస్తావేజుల కవరు కోసం ఎంత వెదికినను కనిపించలేదు. నా క్లయింటుకు సంబంధించిన సదరాస్తికి సంబంధించిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ద.నెం.11999/2021రు తాలూకు లింకు దస్తావేజు (ఒరిజినల్) నెం.2498/2022, యస్.ఆర్.ఓ., పెదకాకాని గలది ఎవరికయినను దొరికిన యెడల నాకుగాని నా క్లయింటుకు గాని అందజేయ వలసినదిగా ప్రార్థిస్తున్నాము. ఒకవేళ సదరు దస్తావేజు ఎవరికైనా దొరికి నాకుగాని, నా క్లయింటుకుగాని తెలియపరచక దుర్వినియోగం చేసినను మరియు సదరు దస్తావేజుపై ఎవ్వరికైన ఎటువంటి లావాదేవీలు జరిపిన నా క్లయింటు చట్టరీత్యా తీసుకొను యావత్ సివిల్, క్రిమినల్‌చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:- గుంటూరు డి।। మంగళగిరి మండలం, పెదకాకాని సబ్ డి. యిలాకా కాజ గ్రామపంచాయతీ ఏర్యాలో చేరిన కాజ గ్రామ డోర్ నెం.8-123 రు సమీపమున గల కాజ గ్రామం డి.నెం. పాతది 139/1రు సబ్ డివిజన్ చేయబడిన కాజగ్రామ డి.నెం. 139/1ఎ గుర్తు య.345.69 సెంట్లు మింజుమలె ప్లాట్ నెం.175రు తాలూకు స్తలమునకు హద్దులు :
తూర్పు : నాచే వదలబడిన అ.33.0లు వెడల్పు గల జాయింటురోడ్డు హద్దు అ.17లు
దక్షిణం : పోలూరు లక్ష్మీభవాని గారి ప్లాట్ నెం.174రు స్తలము హద్దు అ.50లు పడమర : ప్లాట్‌నెం. 180రు తాలూకు ఆస్తి హద్దు అ.17లు ఉత్తరం : చింతా సీతారావమ్మ ప్లాటు నెం.176రు స్తలము హద్దు అ.50లు
యీ హద్దుల మధ్య చ.గ. 94.4 లు లేక చ.మీ. 79.33ర్లు శేరీ మెరక ఖాళీ నివేశన స్థలము.

మంగళగిరి
తేది:18-11-2022

ఇట్లు
దొడ్డక బ్రహ్మయ్య, బి.ఎ.,యల్‌యల్.బి.,
అడ్వకేట్,
విజయ ప్రెస్ వద్ద, పెదకోనేరు వీధి, మంగళగిరి,
గుంటూరుజిల్లా. సెల్ : 9849379667



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

చరిత్రను భావితరాలకు అందించాలి

ప్రజాశక్తి - వినుకొండ

అమరవీరులను స్ఫూర్తిగా తీసుకుని కార్ల్ మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలను ఆచరిస్తూ ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సూచించారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం నాయకులు కె.హనుమంత్‌రెడ్డి రచించిన 'సిపిఎం వినుకొండ డివిజన్ చరిత్ర' పుస్తక పరిచయం గురువారం రాత్రి నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ వినుకొండ ప్రాంత చరిత్రను పుస్తక రూపంలో తీసుకురావటం వల్ల ఇది భావితరాలకూ తెలుస్తుందన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్న అన్ని నియోజక వర్గాల్లో ఇలాంటి ప్రయత్నం జరిగితే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండయ్య మాస్టారు, ఎ.నాగేశ్వర రావు, పి.ఆశీర్వాదం, చలపతిరావు, పి.వెంకటేశ్వర్లు, సాంబ శివరావు, తిరుమల లక్ష్మీ, రంజాన్ బి, నాసర్ బి పాల్గొన్నారు.



జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

జిల్లా స్థాయి పోటీలుకు మునుగోడు జెడ్‌పి విద్యార్థులు

ప్రజాశక్తి-అమరావతి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో ఇటీవల నిర్వహించిన నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో అమరావతి మండలం మునుగోడు జెడ్‌పి విద్యార్థులు ప్రతిభ చూపారు. వాలీబాల్ సీనియర్ విభాగంల ఇద్దరు, కబడ్డీలో నలుగురు, త్రోబాల్‌లో ఇద్దరు బాలికలు, అండర్-14 విభాగంలో ఒకరు, యోగాలో ఇద్దరు మొత్తంగా 11 మంది జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిఇటి హెలెన్ కుమారి, యోగ ఉపాధ్యాయుడు బాలచందర్ శుక్రవారం తెలిపారు. ఎంపికైన వారిలో జి.మానాసరెడ్డి, ఎన్.నందిని, బి.సుమ, టి.రాణి, శిల్ప, సౌప్, సాధిక్, శివప్రసన్న కుమార్, జి.మానస, కె.స్వర్ణ స్వాతి, ఎం.వెంకట లక్ష్మారెడ్డి ఉన్నారు. వీరిని హెచ్‌ఎం డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సలాలుద్దీన్, విద్యావేత్త బి.శివరామయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

వర్సిటీ జట్టుకు ఎ.ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాల క్రీడాకారులు





మనబంజన్ నాయక్, ప్రతీక్ కుమార్ సింగ్‌డియో

ప్రజాశక్తి-ఈపూరు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన పురుషుల బ్యాడ్మింటన్ పోటీలలో మండలంలోని ఎ.ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన విద్యార్థులు బంజన్ నాయక్, ప్రతిక్ కుమార్ సింగ్ డియో వర్సిటీ జట్టుకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ చుండు వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఈనెల 27వ తేదీ నుండి డిసెంబర్ 2 వ తేదీ వరకు జైన్ యూనివర్సిటీ బెంగళూరులో నిర్వహించే అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు బంజన్ నాయక్, ప్రతిక్ కుమార్ సింగ్ డియో ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఎంపికైన వారిని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు వై.సురేష్, ఎం.సురేష్‌కుమార్, ఆర్.బలరాం నాయక్, ఎం.దాసు అభినందించారు.

విద్యార్థులకు జెవివి చెకుముకి పోటీలు







వినుకొండ, నూజెండ్ల, మాచర్లలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ప్రతిభా పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా **వినుకొండ**లోని యుటిఎఫ్ కార్యాలయంలో మండలంలోని 14 పాఠశాలల నుండి 14 బృందాలుగా 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన 6 బృందాలకు బహుమతులను ఎంఇఒ జఫ్రుల్లా ప్రదానం చేశారు. వీటిల్లో మూడు బృందాలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయగా వారిలో ప్రభుత్వ పాఠశాల విభాగం నుండి వినుకొండ జెడ్‌పి బాలికల పాఠశాల, ప్రైవేటు పాఠశాలల విభాగం నుండి గీతమ్స్ హైస్కూల్, రూరల్ విభాగంలో ఏపి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఇలాంటి పోటీల ద్వారా విజ్ఞాన పెరుగు తుందని చెప్పారు. కార్యక్రమంలో జెవివి వినుకొండ అధ్యక్షులు జి.కమలారామ్, కార్యదర్శి బి.రవికుమార్, కన్వీనర్ భగవాన్‌దాస్, జి.నాగేంద్రుడు, ఎం.మేఘన, హనుమంతరెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రమైన **ఈపూరు** జెడ్‌పి పాఠశాలలో పోటీలు నిర్వహించగా మొదటి మూడు స్థానాల్లో బి.లక్ష్మీనారాయణ, జి.జ్యోతి, సిహెచ్ రాజేష్ నిలిచారు. వీరికి బహుమతులను హెచ్‌ఎం ఆర్.గోవి ందరాజులు, జెవివి కన్వీనర్ బి.గోవిందునాయక్ పాల్గొన్నారు.

మండల కేంద్రమైన **నూజెండ్ల** జెడ్‌పి పాఠశాలలో పోటీలు నిర్వహిచగా మొదటి మూడు స్థానాల్లో నూజెండ్ల జెడ్‌పి పాఠశాల, పాత నాగిరెడ్డిపల్లి జెడ్‌పి పాఠశాల, నూజెండ్ల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు నిలిచారు. జెవివి మండల కన్వీనర్ పి.కిరణ్‌బాబు, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, సుభాష్ చంద్రరెడ్డి, శివరామ కృష్ణ, రామ స్వామి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. **మాచర్ల** జెడ్‌పి బాలికల పాఠశాలలో నిర్వహించిన డివిజన్ స్థాయి పోటీల్లో జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు కె.ఆదినారాయణ మాట్లాడుతూ సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని, మూఢ విశ్వాసాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ కాలేజి లెక్చరర్ డాక్టర్ వాల్టర్, డాక్టర్ పోలయ్య మాట్లాడుతూ జాతాకలు నిజం కాదన్నారు. భూమి యొక్క సాపేక్ష సిద్ధాంతాన్ని, కెప్లర్ నియమాలను, గెలీలియో చేసిన పరిశోధనలను, గ్రహాలు, ఉపగ్రహల గురించి వివరించారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం హనుమాయమ్మ మాట్లాడుతూ సైన్స్ పట్ల అసక్తిని పెంచుకుంటే విజ్ఞానం పెరుగుతుందన్నారు. విజేతల వివరాలను జెవివి జిల్లా ఉపాధ్యక్షులు జెవికెఎస్ ప్రసాదు ప్రకటించారు. పోటీలను జెవివి కార్యదర్శి ఆయేషాసుల్తానా పర్యవేక్షించారు. పోటీల్లో యాపిల్ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ విద్యార్థులు రాణించారు. స్కూల్ డై,ఎక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు, మూఢ నమ్మకాల పట్ల అపోహలు తొలగించేందుకు చెకుముకి టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగపడుతున్నట్లు చెప్పారు. డివిజన్ స్థాయిలో జరిగిన టాలెంట్ టెస్టులలో ఫణిధర్ (10తరగతి), పవల్ (9వ తరగతి), రేణుశ్రీ (8వ తరగతి)లు ప్రథమ బహుమతులు పొందడం హర్షణీయమన్నారు. **పిడుగురాళ్ల**లోని మన్నెం పుల్లారెడ్డి జెడ్‌పి పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో మొదటి రెండు స్థానాలను బ్రాహ్మణపల్లి జెడ్‌పి పాఠశాల, జానపాడు జెడ్‌పి పాఠశాల సాధించగా ప్రైవేటు పాఠశాలల విభాగంలో మొదటి రెండు బహుమతులనూ పిడుగురాళ్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్ విద్యార్థులు గెలుచుకున్నారు. బహుమతులను చేతన డెంటల్ హాస్పిటల్ డాక్టర్ చేతన్, జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం ఎల్.ధన లక్ష్మి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.హనుమంతరావు, డివిజన్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్‌బాషా మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు విజేతలకు డిసెంబర్ 11న మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు రాంప్రసాద్, సాముల హనుమంతరావు పాల్గొన్నారు. **చిలకలూరిపేట**లోని సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌లో మండల స్థాయి పోటీలకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి.బుజ్జిబాబు హాజరయ్యారు. నాయకులు శ్రీనివాసరెడ్డి, రమేష్‌బాబు, విశ్రాంత ఎక్సైజ్ సిఐ జి.నారాయణ, జి.వేణుమాధవ్, చుక్కా విన్సెంట్‌పాల్, ప్రిన్సిపాల్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

జాతీయ రహదారంటూ అన్యాయం చేయొద్దు

- ప్రభుత్వ భూములను వదిలేసి మా పొలాల్లో రాళ్లు..!
- బాధిత రైతుల నిరసన ప్రదర్శన - కలెక్టర్‌కు అర్జీలు దాఖలు
- మళ్లీ సమావేశం పెడతామని కలెక్టర్ హామీ



నిరసనలో మాట్లాడుతున్న కె.రామారావు

ప్రజాశక్తి - నరసరావుపేట

జాతీయ రహదారి 167/ఏ నిర్మాణమంటూ తమకు అన్యాయం చేయొద్దని, మార్గాన్ని మార్చాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని కోట సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు శుక్రవారం నిరసన ప్రదర్శన చేసి అనంతరం అక్కడే కొంతసేపు బైఠాయించి కలెక్టర్‌కు అర్జీలిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీరాల ఓడరేవు నుండి నకరికల్లు వరకు రహదారి నిర్మాణంలో భాగంగా కేసానుపల్లి ఎల్‌టి నగర్ నుండి జొన్నలగడ్డ, గుంటగార్లపాడు, రావిపాడు పొలాలను కలుపుతూ నకరికల్లు రహదారిని కలిపే ప్లాన్‌ను మార్చాలని కోరారు. ప్రస్తుతం రోడ్డు నిర్మించ తలపెట్టిన భూములన్నీ పలు రకాల పంటలు పండే భూములని, నరసరావుపేట మునిసిపల్ పరిధిలోకి విలీనం చేసిన ఈ గ్రామాల్లో ఎకరం మార్కెట్ ధర రూ.2.5 కోట్ల నుండి రూ.5 కోట్ల వరకు ఉందని వివరించారు. బైపాస్ రోడ్డును మరొక పక్కకు మారిస్తే ఎక్కువగా ప్రభుత్వ భూముల్లోనే రోడ్డు వేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. అనంతరం పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ రైతులిచ్చిన వ్యక్తిగత అర్జీలన్నీ పరిశీలించి త్వరలో రైతులతో మరో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. బాధిత రైతులందరికీ న్యాయం చేస్తామన్నారు. రైతులకు సంఘీభావంగా కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు, నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు, పిడిఎం నాయకులు ఎన్.రామారావు మాట్లాడారు. రైతుల అనుమతి లేకుండా వారి పొలాలు సర్వే చేసి రాళ్లు పాతారని అన్నారు. భూములు కావాల్సి వస్తే భూసేకరణ చట్టం-2013 ప్రకారం గ్రామ సభలు నిర్వహించి 70 శాతం మంది ఆమోదం తీసుకోవాల్సి ఉందని గుర్తు చేశారు. పైగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువ రూ.15 లక్షలే ఉందని చెప్పారు. రైతులకు నష్టం కలగకుండా బైపాస్‌ను మున్సిపాల్టీ పరిధికి వెలుపల వేయాలని కోరారు. తక్కువ విస్తీర్ణంలోనే రహదార్ల నిర్మాణానికి అవకాశం ఉందని, ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా ఎందుకు వినియోగించు కోరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సమస్యపై రైతులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేసానుపల్లి, జొన్నలగడ్డ, గుంతగార్లపాడు, ఇసప్పాలెం, రావిపాడు తదితర గ్రామాల బాధిత రైతులు పాల్గొన్నారు.

రూ.4 కోట్ల బెనిఫిట్స్ ఆపారు..

- 2019 నుండి గుర్తింపు కార్డులే లేవు
- భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - నరసరావుపేట

భవన నిర్మాణ కార్మికులకు 2019 నుండి గుర్తింపు కార్డులివ్వలేదని, వారి సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నాయకులు అన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.ప్రసాదరావు, సిలార్ మసూద్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఏర్పాటై 6 నెలలు కావొస్తున్నా జిల్లా కార్మిక శాఖ కార్యాలయం ఏర్పాటు చేయలేదని, జిల్లాలోని 6 కార్మిక శాఖ కార్యాలయాల్లో 3 కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో ఉన్నారని, 3 కార్యాలయాల్లో డిప్యూటేషన్ కింద పని చేస్తున్నారని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం అధికారులు శ్రద్ధ చూపడం లేదన్నారు. గుర్తింపు కార్డులను 2019 నుండి జారీ చేయకపోవడంతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పరిహారం దక్కడం లేదని, ప్రసవ సందర్భంలో ఇవ్వాల్సిన సదుపాయాలూ అందడం లేదని, ఇలాంటివి జిల్లా వ్యాప్తంగా రూ.4 కోట్ల వరకూ బకాయిలు కార్మికులకు రావాల్సి ఉందని చెప్పారు. వీటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు పెళ్లి కానుక కింద రూ.20 వేలను గతంలో ఇచ్చేవారని, వైసిపి అధికారంలోకి వచ్చాక దీన్ని నిలిపేశారని, కార్మికులకు అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.సురేష్, నాయకులు ఎ.ఆంజనేయులు, బి.కొండలు, కె.ఆంజనేయులు ఉన్నారు.

విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

చెకుముకి సైన్స్ సంబరాల్లో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు




మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థి దశ నుండే శాస్త్రీయ ధృక్పథం అలవరుచుకోవాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. జెవివి ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీపురం, పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్లో శుక్రవారం నగర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఉప విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి, జెవివి నాయకులు కలిసి చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ధృక్పదాన్ని, సృజనాత్మకతను పెంపొందించటానికి గత 30 సంవత్సరాలుగా చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ 10న జిల్లా స్థాయి సైన్స్ సంబరాలు, జనవరి 7, 8 తేదీల్లో రాష్ట్ర స్థాయి సైన్స్ సంబరాలు కడపలో జరుగుతాయన్నారు. ఉప విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని శాస్త్రీయంగా ఆలోచించటం అలవర్చుకోవాలన్నారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంచటానికి జెవివి చేస్తున్న కృషి అభినందనీయమని, అటువంటి కార్యక్రమాలకు విద్యాశాఖ అండగా ఉంటుందన్నారు. ఈ సైన్స్ సంబరాలలో ప్రైవేటు పాఠశాలల విభాగంలో వెంకటేశ్వరా బాలకుటీర్, కొండవీడు పబ్లిక్‌స్కూల్, భాష్యం పబ్లిక్‌స్కూల్, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కాసు శాయమ్మ హైస్కూల్, జలగం రామారావు హైస్కూల్, ఎస్‌కెబిఎం హైస్కూల్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. వివిధ పాఠశాలల నుండి 71 బృందాలు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. నగరస్థాయి విజేతలకు పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ అందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ.సత్యనారాయణ ప్రసాద్, బి.ప్రసాద్, జి.వెంకటరావు, టి.జాన్‌బాబు, బి.శంకర్‌సింగ్, ప్రొఫెసర్ వేణుగోపాలరావు, ప్రొఫెసర్ రాఘవయ్య, టిఆర్ రమేష్, డి.ప్రవీణ్, యం.చిన్నయ్య ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. **తుళ్లూరు :** మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు స్థానిక జెడ్పీ హైస్కూల్ లో జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి పి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. పాఠశాల స్థాయిలో విజేతలకు మండలం స్థాయిలో పరీక్ష నిర్వహించారు. దీనిలో తుళ్లూరు జడ్‌పి హైస్కులు నుండి జె బ్లేస్సీమేరి, పి నిఖిల్, ఎస్‌కె అబ్దుల్ వహాబ్, ప్రైవేటు పాఠశాల గోల్డెన్ రూల్ నుండి చైత్ర, కె జోయల్ మోహన్, ఎం సంప్నా జిల్లా స్థాయి పరీక్షకు అర్హత సాధించారు. **పెదనందిపాడు రూరల్ :** మానవ జీవితంలో సైన్స్ ప్రధాన పాత్ర పోషిస్తుందని విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని పెదనందిపాడు మండల విద్యాశాఖ అధికారి డి బాలసుబ్రమణ్యం అన్నారు. స్థానిక జడ్పీ పాఠశాలలో జెవివి ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు లో గెలుపొందిన టీములకు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయిని లక్మి దుర్గా ఆధ్వర్యంలో విజేతలకు ఎంఇఒ బహుమతులు అందజేశారు. **ప్రత్తిపాడు:** ప్రత్తిపాడు మండల కేంద్రం లోని బి వి అర్ జిల్ల పరిషత్ పాటశాల ఇంచార్జి హెచ్‌ఎం డి కుసుమ కుమార్ ఆధ్వర్యంలో జెవివి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండలస్థాయి పరీక్షలో 8 జడ్‌పి స్కూల్స్ నుండి విద్యార్థులు పాల్గొన్నారు. జడ్‌పిహెచ్‌ఎస్ గొట్టిపాడు, వంగిపురం విద్యార్థుల టీమ్‌లు రెండు ప్రథమస్థానంలో నిలవడంతో రెండు గ్రూపులను జిల్లా స్థాయి పరీక్షలకు ఎంపిక చేశామని పరీక్ష నిర్వాహకులు తెలిపారు.



ప్రత్తిపాడులో



పెదనందిపాడులో



తుళ్లూరులో

21న తుళ్లూరులో 'దళిత హక్కుల సదస్సు'

జయప్రదం చేయాలని కెవిపిఎస్ పిలుపు

ప్రజాశక్తి - తుళ్లూరు

దేశంలో, రాష్ట్రంలో ప్రత్యేకించి రాజధాని ప్రాంత దళితుల హక్కులు హరించబడుతున్న నేపధ్యంలో రాజధాని అమరావతిలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ' దళిత హక్కుల సదస్సు' 21వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు తుళ్ళూరు లోని ఆర్ సి ఎం చర్చి వద్ద ఉన్న ప్రజాసంఘాల కార్యాలయంలో జరుగుతుందని కెవిపిఎస్ నాయకులు జొన్నకూటి నవీన్ ప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సులో ప్రధానవక్త గా కె వి పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి, జిల్లా నాయకులు పాల్గొంటారనితెలిపారు. సదస్సులో అసైన్డ్, సీలింగ్, లంక భూముల లబ్ధిదారులకు పట్టాభూమితో సమాన ప్యాకేజీ ఇస్తామన్న ప్రభుత్వ హామీని అమలు చేయాలని, పెండింగ్ కౌలు వెంటనే చెల్లించాలని, రాజధానిలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చే సామాజిక జీవన భతి రూ 5 వేలకు పెంచుతామన్న ప్రభుత్వ హామీని అమలు చేయాలని, రాజధాని పేదల కోసం నిర్మించిన టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని, రాజధాని ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న దళితులకు స్మశాన స్థలాల కేటాయింపు, తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని చెప్పారు. రాజధాని ప్రాంతంలోని అసైన్డ్, సీలింగ్, లంక భూముల లబ్ధిదారులు, దళిత విద్యావంతు లు, ఉద్యోగస్తులు, మేధావులు సదస్సులో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.



బిజెపి విధానాలతో సంక్షోభంలోకి వ్యవసాయం

నేడు గుంటూరులో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు

ప్రజాశక్తి - మంగళగిరి


ఆలిండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలు గుంటూరులో శని, ఆదివారాల్లో జరుగుతున్న సందర్భంగా శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రమైన పెదకాకానిలోని సుందరయ్య నగర్‌లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. రామారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోడీ విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని నిలబెట్టాలంటే ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. ఇందుకోసం చేసే పోరాటాల్లో భాగంగా నిర్వహిస్తున్న సదస్సును, సమావేశాలను జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.శివాజీ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బి.సాంబయ్య, రాఘవయ్య, వెంకటరమణ, మంగమ్మ, ఎం.సాంబయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తెనాలి :** పట్టనంలోని నిమ్మకాయల యార్డు, మండలంలోని అంగలకుదురు, సంగం జాగర్లమూడి, గుడివాడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడారు. ఎ.సాంబిరెడ్డి, వి.నరశింహారావు, పి.చంద్రమోహన్, ఎ.సుధాకరరెడ్డి, రాగరాజు, శ్రీను, లోకయ్య, మణి, వర్ధన్ పాల్గొన్నారు.



యార్డులో రైతులతో మాట్లాడుతున్న సాంబిరెడ్డి

వడ్డేశ్వరం హైస్కూల్లో విద్యార్థులకు రక్త పరీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఫార్మసీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్లోని 109 మంది విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించినట్లు డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సిహెచ్ హనుమంతరావు తెలిపారు. ఈ శిబిరాన్ని అడ్వైజర్ డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ హబీబుల్లా ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్లడ్ గ్రూప్ తెలుసుకొని ఉండటం వలన అత్యవసర పరిస్థితులలో ఎంతో ఉపయోగంగా ఉంటు ందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు, ఫార్మసీ అధ్యాపకులు డాక్టర్ డి నరేష్, డాక్టర్ ఆర్ సుప్రియ, డాక్టర్ ఆర్ సుధాకర్ రాజు, వ్యాయామ ఉపాధ్యాయులు కే కాంతారావు, పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న వై రాధాకృష్ణ తదితరులు

కన్నెగంటి చంద్రరావుకు మాతృవియోగం

ప్రజాశక్తి - పెదనందిపాడు : సీనియర్ రైతు సంఘం నాయకులు కన్నెగంటి చంద్రరావు తల్లి కన్నెగంటి శాయమ్మ (84) శుక్రవారం పెదనందిపాడు మండలం నాగులపాడు లోని వారి స్వగృహంలో అనారోగ్యంతో కన్నుమూశారు. వారి భౌతిక కాయాన్ని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకష్ణ సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి రమాదేవి శాయమ్మ మృతికి విచారాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సందేశం పంపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, కాకుమాను మండల కార్యదర్శి కందుల శ్రీనివాసరావ ఆమెకు నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో నల్లమడ రైతు సంఘం నాయకులు కుర్ర హరిబాబు, సిఐటియు నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, మద్దూరి రమణ, కొత్త వెంకటశివరావు, మద్దూరి చిట్టెమ్మ, కాకుమాను జడ్పిటిసి ఎమ్మెస్ గుల్జార్ బేగం, ఎమ్మెస్ అసదుల్లా, కాపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న దంత వైద్యులు

ప్రజాశక్తి-గుంటూరు : ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యూష దంత వైద్యశాల, టైమ్స్ క్లినిక్ సౌజన్యంతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని సంఘ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఉద్యోగులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ప్రత్యూష హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రత్యూష కొండ, డాక్టర్ నసీమా సయ్యద్ దంత పరీక్షలు నిర్వహించారు. టైమ్స్ క్లినిక్ ప్రతినిధి ప్రణీత్ బత్తుల, వారి సిబ్బంది బాడీ చెకప్, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాన్ని అసోసియేషన్ సెక్రెటరీ సిహెచ్.వెంకటేశ్వర్లు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పి.నాగరాజు, ట్రెజరర్ లూర్థురెడ్డి, ఎన్‌వి నరసింహారావు తదితరులు పర్యవేక్షించారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం జిల్లా కార్యవర్గ సమావేశంలో శుక్రవారం స్థానిక మెడికల్ కాలేజి ప్రాంగణంలోని ఎపిజిఇఎ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు ఎల్.పద్మావతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్రలో ఉద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. ముఖ్యంగా సిపిఎస్‌ను రద్దు చేయాలనిచ, కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని క్రమబద్ధీకరించాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం తదితర హామీలు నిలబెట్టుకోవాలని కోరారు. అలాగే ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ సామ్రాజ్యం, గౌరవాధ్యక్షురాలు హేమలత, కోశాధికారి మణిశ్రీ, సాయి లీల, విజయ కుమారి, నాగమల్లేశ్వరి, లలితకుమారి, శేషు కుమారి తదితరులు పాల్గొన్నారు

నేడు, రేపు ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్

నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల సంఘం ఆదేశాల గుంటూరు నగరంలో శనివారం, ఆదివారం ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపు, అడ్రస్ మార్పునకు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్-2022లో భాగంగా నగరంలోని తూర్పు నియోజక వర్గంలో 250, పశ్చిమ నియోజక వర్గంలో 282 పోలింగ్ కేంద్రాల్లో 19, 20 తేదీల్లో బి.యల్.ఓ.లు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత ప్రతి ఒక్కరూ తమ ఓటుని నమోదు చేయించుకోవాలన్నారు. తాజాగా ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ మాసాల్లో 1వ తేదీ నాటికి 17 ఏళ్లు నిండిన వారు నూతనంగా ఓటు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గుంటూరు నగరంలో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం పశ్చిమ నియోజక వర్గంలో 2,59,643, తూర్పు నియోజక వర్గంలో 2,31,147, మొత్తం 4,90, 790 ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో పశ్చిమలో 1,26,951 మంది పురుషులు, 1,32, 640 మంది స్త్రీలు, ఇతరులు 52 మంది అని, తొలగించిన ఓట్లు 14,700 మంది ఉన్నారన్నారు. అదే విధంగా తూర్పులో 1,12,510 మంది పురుషులు, 1,18,593 మంది స్త్రీలు, ఇతరులు 44 మంది, తొలగించిన ఓట్లు 10,081 మంది ఉన్నారన్నారు.

బాలబాలికలందరూ బడిలో ఉండాలి

ప్రజాశక్తి - ముప్పాళ్ల

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని గోళ్ళపాడు గ్రామంలో గల కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిబిఆర్సి కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఇండ్ల ఝాన్సీ మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆర్టికల్ 21 (ఏ) ప్రకారం ఆరేళ్ల నుంచి పద్నాలుగేళ్ల లోపు బాల బాలికలందరూ బడిలో ఉండాలని ఆర్టికల్ 39(ఎఫ్) ప్రకారము స్వేచ్ఛ, గౌరవం అన్నింట్లో సమాన అవ కాశాలు, సౌకర్యాలు, పొందే హక్కు పిల్లలకీ ఉందన్నారు. పిల్లలు బాల్య దోపిడీకి గురి కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం చట్టం కల్పించిందన్నారు. పిల్లలకు చదువు అవసరమని చదువుతోపాటు విలువలు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళా పోలీస్ జయలక్ష్మి మాటా



డుతూ ఆడపిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు చెప్పుకోలేని సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకువస్తే అండగా ఉంటామని, దిశ యాప్ కి గానీ 101 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయవచ్చని సూచించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ విజయకుమారి, అంగన్వాడీ టీచర్ రోజ్ మేరి పాల్గొన్నారు

అంగన్వాడి కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించిన అధికారి

ప్రజాశక్తి-నూజెండ్ల



మండలంలోని రావుుడుపాలెంలో అంగన్వాడి కేంద్రం నూతన భవనంను వినుకొండ ఐసి డిఎస్ ప్రాజెక్ట్ అధికారి అను రాధ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం పరిధిలోని చిన్నారులకు, గర్భిణిలకు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి మహేంద్ర, సూపర్వైజర్ గంగా భవాని, అంగన్వాడి కార్యకర్తలు , ఆయాలు, సిబ్బంది పాల్గొన్నారు.



పిహెచ్సి,హెచ్డిఎస్ చైర్మన్గా ఎంపిపి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - అమరావతి

అత్తలూరు పిహెచ్సి,హెచ్డిఎస్లకు చైర్మన్గా అమరావతి ఎంపిపి మేకల హనుమంతరావు ప్రమాణ స్వీకారం చేశారు, అనంతరం జరిగిన హాస్పటల్ కమిటీ సమావేశంలో నూతనంగా ఎంపికైన చైర్మన్ మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు ప్రతి ఒక్క కుటుం బానికి చేరేలా చూడటమే లక్ష్యంగా పని చేస్తామని, తనతోపాటు హాస్పిటల్ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన ధరణికోట సర్పంచ్ మాదాసు పావని,అత్తలూరు సర్పంచ్ బంక సరోజిని, హాస్పిటల్ కమిటీ మెంబర్ కన్వీనర్ గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ రవిబాబుకి అభినందనలు తెలిపారు.



ఈపూరులో సహకార సంఘ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఈపూరు

రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా వ్యవసాయ సహకార పరపతి సంఘాలు పనిచేస్తున్నాయని జిల్లా వ్యవసాయ సహకార విద్యాధికారి వేదాంతరెడ్డి అన్నారు.మండల కేంద్రమైన ఈపూరు వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సహకార సంఘ వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయం వద్ద ఛైర్ పర్సన్ బొల్లా వెంకట రాధాకృష్ణ జెండాను ఆవి ష్కరించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలో భాగంగా పేదలు, బడుగు, బలహీన వర్గాలకు అండగా తోడ్పాటును అందించేందుకే గ్రామస్థాయిలో సహకార సంఘాలను స్థాపించారన్నారు. ఈపూరు సహకార సంఘం ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు,పురుగు మందులు అందు బాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సూపర్ వైజర్ బి.వెంకటేశ్వర్లు, సహకార సంఘం సిఇఒ పి.కోటేశ్వరరావు, డైరెక్టర్లు జి.ఏడు కొండలు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్రజా ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక 38వ వార్డులోని పోలిరెడ్డిపాలెం నుంచి మదర్ థెరిస్సా కాలనీలోకి వెళ్లే రోడ్డులో ప్రతిచోట పిచ్చిమొక్కలు విపరీతంగా పెరగడంతో విషపూరితమైన పాములు ఇళ్లల్లోకి వెళుతున్నాయని, ప్రజలు వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నారని వార్డు కౌన్సిలర్ జంగా సుజాత అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ దీనిపై పలుమార్లు పట్టణ మున్సిపల్ అధికారులకు వినతి పత్రాలు అందించిన ఎటువంటి సమాధానం లేదన్నారు. పోలిరెడ్డిపాలెం, మదర్ థెరిస్సా కాలనీలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులపై తాను తక్షణమే స్పందించానని, తన సొంత డబ్బులు పది వేల రూపాయలు ఖర్చు చేసి, పిచ్చి మొక్కలను క్రేన్ సహాయంతో పూర్తిగా తొలగించి, శుభ్రం చేయించా నన్నారు. ఆమె దగ్గరుండి పర్యవేక్షించడంపై సుజాతను కాలనీవాసులు ప్రశంసించారు.

గర్ల్స్ నీడ్స్ ఆశ్రమంలో నోట్ బుక్స్ పంపిణి

ప్రజాశక్తి - నరసరావుపేట

భవిత మానసిక వికలాంగుల పాఠశాలలో ..



రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్, పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పుట్టినరోజు సందర్భంగా ఉప్పలపాడులోని గర్ల్స్ నీడ్స్ ఆశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మాటాడుతూ ఆశ్రమంలో ఉన్న 57 మంది ఆడపిల్లలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా తరపున నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్ ,వాటర్ బాటిల్స్, బెడ్ షీట్స్, మిఠాయిలు పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ సొసైటీని నడిపిస్తున్న కలెక్టర్ ఇంతకుముందు పాడేరు ఐటిడిఏ డైరక్టర్ గా కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గా సేవలు అందించి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. **కారెంపూడి:** కలెక్టర్ శివ శంకర్ జన్మదిన వేడుకలు మండలంలోని భవిత మానసిక వికలాంగుల పాఠశాలలో పల్నాడు జిల్లా డివిజనల్ పంచాయితీ అధికారి జయకృష్ణ అధ్వర్యంలో శుక్రవారం నిర్వ హించారు. అనంతరం మానసిక విద్యార్థులతో కలిసి కేకు ను కట్ చేసి విద్యార్థిని విద్యార్థులకు తినిపించారు. అనంతరం పండ్లు,పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి,ఇంఛార్జి ఈవోపీఆర్టి బి.కాశీ విశ్వనాధం, కారెంపూడి పంచాయితీ కార్యదర్శి కాసిన్య నాయక్, బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు,భవిత మానసిక విక లాంగుల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కషి చేస్తా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రొంపిచర్ల

శివాలయం అభివద్ధికి కషి చేస్తానని నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ శంకర స్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక వనసమారాధన కార్యక్రమం జరిగింది. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో సిజిఎఫ్ ద్వారా రూ.21లక్షల వ్యయంతో నిర్మించిన కాంపౌండ్వాల్ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని



ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గుడి ఆవరణలో ఫ్లోరింగ్ ఏర్పాటుక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గామంలో కళ్యాణమండపం నిర్మాణమునకు టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి తో మాట్లాడి డిశంబర్ మొదటివారంలో శంకుస్థాపన చేస్తామన్నారు.

ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ సెపక్ తక్రా పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను శుక్రవారం అభినందించారు. సత్తెనపల్లి మండలం నందిగామ పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పైర్ల విజయ్ కుమార్, పల్లపు మహేష్ లు గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి జుట్టు రెండవ స్థానం సాధించడంలో విశేష కృషి చేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను, జట్టు కోచ్ వై.చిరంజీవి, మేనేజర్ కొమరగిరి రవికుమార్ లను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దార్ల చిట్టెమ్మ , ప్రధానోపాధ్యాయులు తోకా సోమనాధ్, గ్రామ పెద్దలు అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు లాకు పిచ్చయ ఉపాధ్యాయులు బొంతా వెంకటేశ్వరరావు , శ్రీనివాసరెడ్డి, భాస్కరరావు ఉన్నారు



మాచవరం చెరువులో మొసలి

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలోని మాచవరంలో గల కొత్తచెరువులో మొసలి సంచరిస్తోందని తహశీల్దార్ జె.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. గ్రామస్తులు ఎవరూ ఆ చెరువు వైపుకు వెళ్ళవద్దని సూచించారు. ఆ గ్రామస్తుల ద్వారా ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటవీ శాఖ అధికారులకు చెరువులో సంచరిస్తుందని మొసలిని తీసుకెళ్లాల్సిందిగా చెప్పామని అన్నారు. గ్రామస్థులు భయాందోళనలు చెందాల్సిన అవసరంలేదన్నారు.



కాలువలలో నాచు తొలగింపు

ప్రజాశక్తి - పెదకూరపాడు

నాగార్జునసాగర్ కుడి కాలువ, అమరావతి మేజర్,మైనర్ కాలువలలో నాచు తొలగింపు కార్యక్రమాన్ని తాళ్లూరు సొసైటీ బ్యాంకు డైరెక్టర్ బత్తుల కోటేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. నాచు తొలగించడానికి పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యులు నంబూరు శంకరరావు తన సొంత నిధులతో పనులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చివరి ఎకరా వరకు నీరు వెళ్లే విధంగా పనులు చేస్తామన్నారు. కార్యక్రమంలో లగడపాడు వైసిపి నాయకులు రాజేంద్ర, ఇంకా పలువురు పాల్గొన్నారు.



'గడప గడపకు'కు వందరోజులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చిలకలూరిపేట నియోజకవర్గంలో శుక్రవారం నాటికి 100 రోజులుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేశారు. అనంతరం స్థానిక 10వ వార్డులో జరిగిన కార్యక్రమంలో సంక్షేమ పథకాల, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు.

అనస్థీషియా ఇవ్వకుండా ఆపరేషన్లు దారుణం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కుటుంబ నియంత్రణ చికిత్స చేయించుకునేందుకు వచ్చిన 24 మంది మహిళలలో అనస్థీషియా ఇవ్వకుండానే ఆపరేషన్ నిర్వహించడం దారుణమైన సంఘటన అని సిఐటియు మండల కార్యదర్శి పెరుబోయన వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా బీహార్ రాష్ట్రంలో కజారియా జిల్లాలో స్వచ్ఛంద సంస్థలతో ప్రార్థన అనే పేర్లతో నడుస్తున్న ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యులు మత్తు ఇంజక్షన్ చేయకుండా ఆపరేషన్లు చేయడం దారుణం అన్నారు. ఈ ఆపరేషన్ చేయించుకున్నవారికి ప్రభుత్వం వారు ఇస్తున్న నగదును కూడా ఈ స్వచ్ఛంద సంస్థలు తీసుకోవటం దుర్మా ర్గమైన చర్యగా అభివర్ణించారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ చేయించుకున్న మహిళలకు ఆరోగ్యం కుదురుపడే వరకు ప్రభుత్వం అన్ని జాగ్రత్త చర్యలు తీసు కోవాలని, తక్షణమే వారికి ఆర్థిక సాయం చేయాలని, వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దేశములో ఈ తరహా ఘటనలు ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.

గ్యార్మి పండుగ పురస్కరించుకుని ప్రత్యేక పూజలు


పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ డొక్కా

ప్రజాశక్తి- మేడికొండూరు

గార్మి వేడుక పురస్కరించుకొని మండలం లోని పేరేచర్ల గంజి షాహిద్ ఆవుల దర్గాలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిష్టిన, తాడికొండ శాసనసభ్యురాలు డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పాల్గొన్నారు. నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దర్గా మగ్బుల్ ఆధ్వర్యంలో అన్నదానం పేదలకు జరిగింది. రాత్రికి గ్రామ పురవీధుల్లో ప్రత్యేక ఊరేగింపు జరిగింది.

కొత్తరకం వరి వంగడాలతో మంచి ఫలితాలు



ప్రజాశక్తి - దుగ్గిరాల

నాణ్యమైన వరి వంగడాల అభివృద్ధి కోసం క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేపడుతున్నట్లు శాస్త్రవేత్తల బృందం తెలిపింది. మండలంలోని వీర్లపాలెంకు చెందిన ఆదర్శ రైతు ఆళ్ళ మోహన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించేందుకు శుక్రవారం ఈ బృందం వచ్చింది. ఖరీఫ్ ప్రారంభానికి ముందు బిపిటి 3082, బిపిటి 28 58 రకాల వరి విత్తనాలు ఆదర్శ రైతుకు అందించారు, ఆయన సాగు చేపట్టిన వ్యవసాయ క్షేత్రా లను చూసి శాస్త్రవేత్తల బృందం సంతృప్తి వ్యక్తం చేశారు.రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ పథకం కింద బాపట్ల, నెల్లూరు, మచిలీ పట్నంకు చెందిన వ్యవసాయ పరిశోధన కేంద్రాల నుండి ఈ రైతుకు ప్రతి సంవత్సరం కొత్తరకం వరి వంగడాలు సరఫరా అవు తాయి. తాము సాగు చేస్తున్నవి కొత్తరకం వంగడాలని ఈ రైతు తెలిపారు. కొత్తరకం వంగడాలు సాగు చేయడంలో చాలా సంతృప్తి ఉంటుందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ ఎం.గిరిజారాణి, ఎంటమాలజిస్ట్ డాక్టర్ డబ్ల్యూ సాంబశివరావు, డాట్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.కిషోర్ బాబు, మండల వ్యవసాయ అధికారిణి పి.శిరీష, ఏఈఓ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

రబీ సీజన్‌లో రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-తెనాలి

రైతాంగానికి మేలు చేస్తున్నామంటున్న ప్రభుత్వం అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తోందని టిడిపి రైతు విభాగం నాయకులు విమర్శించారు. స్థానిక కొత్తపేటలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో దానికి సంబంధించిన పనులను ప్రభుత్వం చేపట్టలేదన్నారు. తక్షణమే రబీ సాగు విధానంపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సహకార సంఘం వారోత్సవం



ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా చింతలపూడి ప్రాథమిక వ్యవసాయ సహ కార పరపతి సంఘంలో చైర్ పర్సన్ మారుపూడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం సహకార జెండాను ఆవిష్కరించారు. ఐఎల్‌టిఐ గొర్రెల రుణాలు ఏడు గురు రైతులకు రూ.56,25000, ఎస్టి అదర్స్ సిసి రుణాలు 93 మంది రైతులకు రూ.6,66,65,000, సావో క్రాప్ లోన్స్ 33 మంది రైతులకు రూ.31,70,000 ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.రైతులకు నాణ్యమైన ఎరువులు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సొసైటీ సిఇఓ వాక వెంకటస్వామి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

ప్రజాశక్తి - తుళ్లూరు: బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గుడ్ షెపర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఇన్‌ఛార్జి సిస్టర్ లతా అన్నారు. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్,హ్యూమన్ రైట్స్ ప్రాజెక్టు సంయుక్తంగా శుక్రవారం అబ్బరాజుపాలెం లో బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. బాలల వారోత్సవాలను నవంబర్ 14వ తేది నుండి 20 వరకు నిర్వహిస్తునట్లు తెలిపారు. బాలలకు వ్యాసరచన, డ్రా యింగ్ పోటీలు, బాలల హక్కులపై అవగాహన కల్పించారు.

తహశీల్దార్ కార్యాలయానికి ప్రారంభోత్సవం


నూతన తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, జెసి, జిల్లా రెవెన్యూ అధికారి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురంలో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదే , గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి జిల్లా రెవిన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు శుక్రవారం సంయుక్తంగా ప్రారంభించారు. తాసిల్దార్ డి పద్మనాభుడు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని సేవలు గ్రామస్థాయి నుండి సచివాలయం ద్వారా కల్పిస్తున్నదని రెవెన్యూ సమస్యలు ప్రజలు తమ వద్దకు తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ డి.పద్మనాభుడు, ఎంపీడీవో డి. అనురాధ, మండల వ్యవసాయ శాఖాధికారి కె.రమణకుమార్ , పంచాయతీరాజ్ ఏఈ జోజప్ప, మండల వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.శివరామిరెడ్డి, గొల్లపాలెం, నుదురుపాడు,బేతపూడి,ఎర్రగుంట్లపాడుసర్పంచ్‌లు వరుసగా డి.మిల్కియా, జి.నాగమల్లేశ్వరి,జి.ఆదంబి, తడవర్తి కేశవరావు, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ చెక్క విజయ్ కుమార్, బేతపూడి సొసైటీ చైర్ పర్సన్ షేక్ జాకీర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఖాజావలి, బేతపూడి ఎంపీటీసీ షేక్ ఖాసీం షహీద్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే



ప్రజాశక్తి - తాడేపల్లి

రాజధానిలో భాగమైన పెనుమాకలో నిర్మించిన టిడ్కో ఇళ్ళను స్థానిక శాసనసభ్యులు ఆళ్ళ రామ కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నాయకులు గంజి చిరంజీవితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక వసతుల పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. డిసెంబరు నాటికి లబ్ధిదారులను గృహ ప్రవేశాలు చేయించాలన్నారు. టిడ్కో ఇళ్ళ ఒక్కో సముదాయం దగ్గర 1.5 ఎంఎల్‌డి కెపాసిటీ గల ట్రైజర్ స్టాండ్ ఫిల్టర్‌ను ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్(ఎస్‌టిపి) డిసెంబరులోగా నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. అప్రోచ్‌రోడ్లు, అంతర్గత రోడ్లు, కాంపౌండ్‌వాల్, అంగన్వాడీ పాఠశాలలు, అవసరమైన అన్ని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. వారానికోరోజు సమీక్షా సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు పనివిధానాన్ని తెలుసుకోవ డానికి సోషల్ మీడియాలో ప్రత్యేక గ్రూపును ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎమ్మెల్యే వెంట డిఈ కృష్ణారెడ్డి, ఎఈలు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జీవో 77 రద్దు చేయండి



ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 77 రద్దుచేసి అర్హులైన విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని మంగళగిరిలోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ కార్యాలయాన్ని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ ముట్టడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వేమన్న మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను దశలవారీగా నిర్వీర్యం చేసే కార్యక్రమంలో భాగంగా విద్యా వ్యవస్థను ప్రయివేట్ కార్పోరేటర్ రంగాలకు అప్పజెప్పడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. అనంతపురంలో ఉన్నటువంటి ఎస్ఎస్బిఎన్ కళాశాలలో జరిగిన అవినీతి కార్యక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముట్టడిలో ఉన్నం అనిల్ కుమార్ అనంతపురం జిల్లా కార్యదర్శి అబ్దుల్ అలం, కృష్ణా జిల్లా కార్యదర్శి అఖిల్, అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు రవీంద్ర, గర్ల్స్ కన్వీనర్ ప్రతిభ బుజ్జిబాబు, జోజి బాబు, ఉన్నం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పౌరాణిక నటులు జగన్మోహనరావుకు సత్కారం



ప్రజాశక్తి-తెనాలిరూరల్

కళాకారులను సత్కరించటం వారిని మరింతగా ప్రోత్సహించటమేనని ప్రముఖ పౌరాణిక నటులు రెడ్రౌతు జగన్మోహనరావు అన్నారు. స్థానిక బోస్ రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో ఏడాది పాటు నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎన్టీఆర్ నటించిన టైగర్ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. అలాగే, పౌరాణిక రంగస్థల కళాకారుడు జగన్మోహనరావును ఉత్సవ కమిటీ సత్కరించింది. మల్లేశ్వరరావు, డి.భవాని పాల్గొన్నారు.

'సదరం సర్టిఫికెట్ కోసం పదివేలు అడిగారు'



ప్రజాశక్తి - తుళ్లూరు

సదరం క్యాంప్ నిర్వహణ ద్వారా దివ్యంగులకు ఇచ్చే సర్టిఫికెట్ కోసం రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారని గుం టూరులోని సుందరయ్యనగర్‌కు చెందిన ఆర్థల రామరావు, తిరుపతమ్మ దంపతులు వాపోయారు. సదరం సర్టిఫికెట్ కోసం శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వీరు వెళ్లారు. ఎవరో తెలియని వ్యక్తి ఫోన్ చేసి తమను డబ్బులు అడిగాడని చెప్పారు. భార్య తిరుపతమ్మ కాలుకు బోద వ్యాధి రావడంతో సదరం సర్టిఫికెట్ కోసం వచ్చినట్లు ఆయన చెప్పారు. తమను డబ్బులు అడిగిన విషయాన్ని రాష్ట్ర భిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ సంఘం చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్ కోసం దళారులను నమ్మి మోసపోవద్దని భిన్న ప్రతిభా వంతుల, వయో వృద్ధుల సంక్షేమ సంఘం చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ అన్నారు. రామారావు, తిరుపతమ్మ దంపతులకు సర్టిఫికెట్ కోసం రూ 10 వేలు ఇవ్వాలంటూ వచ్చిన ఫోన్ నంబర్ కు తాను ఫోన్ చేయగా సమాధానం లేదన్నారు. ఈ వ్యవహారాన్ని ఉన్నతాధికారులకు తెలియ జేస్తానన్నారు. సదరం సర్టిఫికెట్ కోసం తుళ్లూరు పిహెచ్‌సికి శుక్రవారం 11 మంది వచ్చారని చెప్పారు. చైర్ పర్సన్ పక్కన వైద్యాధికారి డి శ్రీనివాస్ ఉన్నారు.



గడప వద్దకే న్యాయ సేవ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

చిన్నచిన్న వ్యాజ్యాల పరిష్కారం కోసం ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ పేద ప్రజలు తిరగడం బాధాకరమని కేఎల్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం మైలవరం గ్రామపంచాయతి పరిధిలోని సీతారాంపురం తండాను ఎల్ఎల్‌బి, బిబిఎ మొదటి సంవత్సరం విద్యార్థులను తండాకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ కేవలం తరగతి గదుల్లోనే విద్యా బోధన చేయడం కాకుండా, వారికి ప్రత్యక్షంగా ప్రజల మధ్యలో తలెత్తే వివిధ ఫిర్యాదుల పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. సీతారాంపురం తండాను కేఎల్ విశ్వవిద్యాలయ న్యాయ కళాశాల దత్తత తీసుకున్నట్లు డాక్టర్ కామసాయి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ సహకారంతో న్యాయవిజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు అధ్యాపకులు విజయ సుధా తెలిపారు.

చైల్డ్ లైన్ సే దోస్తీ గోడ పత్రికల ఆవిష్కరణ

ప్రజాశక్తి - తాడికొండ

బాలల వారోత్సవాల్లో భాగంగా చైల్డ్ లైన్ 1098 ఆధ్వర్యంలో చైల్డ్ లైన్ సే దోస్తీ కార్యక్రమంను తాడికొండలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏహెచ్టియు ఎస్ఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా జరగకుండా ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు.బాలల చేత వెట్టిచాకిరీ చేయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు అనంతరం చైల్డ్ లైన్ఫ్ సే దోస్తీ గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్య క్రమంలో గుంటూరు చైల్డ్ లైన్ సిబ్బంది, రైల్వే చైల్డ్ లైన్ సిబ్బంది, ఎం బి డి శ్యామల, సిబ్బంది పాల్గొన్నారు.

కవి ఆరుమళ్ళ ఆనందరావుకు సన్మానం



ప్రజాశక్తి - తాడికొండ

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం తాడి కొండ శాఖ గ్రంథాల యంలో కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బడేపురం గ్రామానికి చెందిన కవి ఆరుమళ్ళ ఆనందరావు స్వీయ కవితలు 'నీళ్లు-కన్నీళ్లు",విత్తనం-వృక్షం' 'కవితా వేషం-కవిఆవేశం' కవితలను చదివి వినిపించారు. ఆనంద రావును గ్రామ పెద్దలు, గ్రం థాలయ అధికారి సన్మానించారు

టిడిపి నేత నెలకుదిటి తిరుపతిరావు మృతి



ప్రజాశక్తి - తుళ్లూరు: టిడిపి సీనియర్ నాయ కులు, దొండపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు నెలకుదిటి తిరుపతిరావు(పరిటాల రవి) అనారోగ్యంతో గుంటూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో శుక్రవారం మృతి చెందారు.ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తిరుపతిరావు అంత్యక్రియలు శనివారం దొండపాడులో జరుగుతాయి. తిరుపతిరావు మృతిపై టిడిపి నాయకులు విచారం వ్యక్తం చేశారు.

బిఎల్ఓలకు సమీక్షా సమావేశం

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్ : పొన్నూరు అర్బన్, రూరల్ మండల పరిధిలోని బిఎల్ఒలకు, సూపర్‌వైజర్లకు సమీక్షా సమావేశం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండ పంలో శుక్రవారంనిర్వహించారు. సమా వేశంలో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

26న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు ఈనెల 26వ తేదీ ఉదయం 9 గంటలకు జిటి రోడ్డులోని గుంటూరు కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు యువజన సర్వీసుల శాఖ సిఇఒ పి.వెంకటనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 2022 అక్టోబర్ 1వ తేదీ నాటికి 15 నుండి 29 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ, యువకులు ఈ పోటీలకు అర్హులని తెలిపారు. జాతీయ స్థాయి పోటీ అంశాలుగా క్లాసికల్(కర్ణాటక, హిందుస్తానీ), క్లాసికల్ డ్యాన్స్(కూచిపూడి, భరతనాట్యం, కథక్, మణిపురి, ఒడిస్సి) క్లాసికల్ ఇన్‌స్ట్రుమెంట్స్(వీణ, సితార, తబలా, మృదంగం, గిటార్, ఫ్లూట్, హార్మోనియం), వన్‌యాక్ట్ ప్లే, ఎలక్యూషన్, ఫోక్‌సాంగ్ గ్రూప్, ఫోక్ డ్యాన్స్ గ్రూప్ ఉంటాయన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి పోటీ అంశాలుగా ఎలక్యూషనల్, క్విజ్, మోడరన్ సాంగ్(సోలో), మోడరన్ డ్యాన్స్(సోలో), మ్యాజిక్, మిమిక్రీ, మోనో యాక్షన్, వెంట్రిలాక్విజమ్, వయోలిన్, పెయింటింగ్, ఫ్యాన్సీడ్రస్, గ్రూప్ డిస్కషన్స్, సాహస కృత్యాలు, శిల్ప కళలు ఉంటాయన్నారు. పోటీల్లో అవసరమైన సామాగ్రిని కళాకారులు ఎవరికి వారే సమకూర్చుకోవాలన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 25వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు http//bit.ly/gunturdyf2022 లింకు ద్వారా పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అదనపు సమాచారం కోసం 0863-2234176 నంబరులో సంప్రదించాలన్నారు.

సైబర్ కవచ్ మొబైల్ స్కానింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



ప్రారంభిస్తున్న ఎస్‌పి ఆరీఫ్ హాఫీజ్

దిశా పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన దిశా సైబర్ కవచ్ మొబైల్ స్కానింగ్ యూనిట్‌ను జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హాఫీజ్ ప్రారంభించారు. సైబర్ నేరాలు, మార్వెల్, స్పై, యాప్ ను వంటి ప్రమాదకరమైన యాప్ ల నుండి సామాన్య ప్రజానీకాన్ని,యువత, మహిళలను రక్షించేందుకు దిశ సైబర్ కవచ్ మొబైల్ సాధనం ఎంతోఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం జిల్లాకు మూడు దిశా సైబర్ కవచ్ మొబైల్స్ స్కానింగ్ సాధనాలను కేటాయించిందని తెలిపారు. దిశా పోలీస్ స్టేషన్, జిల్లా పోలీస్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సౌత్ డివిజన్ డిఎస్పీ జేస్సీ ప్రశాంతి దిశా పోలీసు స్టేషన్ సి ఐ సురేష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ సి ఐ నరసింహ రావు, కంట్రోల్ రూమ్ సీఐ రత్న స్వామి పాల్గొన్నారు.

ఆర్‌విఆర్‌లో ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవటానికి అవసరమైన బంగారు బాటలు వేసుకోవటానికి బి.టెక్ నాలుగేళ్ల సమయం సరైన సమయం అని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. బి.టెక్‌లో మొదటి సంవత్సరం చేరిన విద్యార్థులను స్వాగతిస్తూ కళాశాలలో రెండ్రోజుల వేడుకలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల జానపద, సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ విద్యార్థులు మాట్లాడుతూ కళాశాలలో క్రీడలు, సాంస్కృతిక అంశాలు, విద్యలో వారికి కలిగిన అనుభూతులను కొత్త విద్యార్థులతో పంచుకున్నారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు కొత్తగా చేరిన వారి లక్ష్యసాధనకు అవసరమైన సూచనలు ఇస్తూ, వారిలో ధైర్యాన్ని నింపాలని, సూచించారు. కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

థలసేమియా డేకేర్ సెంటర్ ప్రారంభించిన మేయర్

ప్రజాశక్తి-గుంటూరు


రక్తదానం చేస్తున్న మేయర్ కావటి శివ నాగ మనోహరనాయుడు


ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, ప్రాణ దాతలు కావాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. శుక్రవారం మేయర్ కాకాని రోడ్డులోని బసవ తారక రామనగర్‌లోని 'నీడ్స్ థలసెమియా డే కేర్ ట్రాన్స్ ఫ్యుజన్ సెంటర్' ను ప్రారంభించి, రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తలసేమియాతో బాధపడే వారికి ఇటువంటి బ్లడ్ బ్యాంకులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అంతేకాక ప్రజలు కూడా రక్తదానం పై అపోహలు వీడి, ప్రతి 6 నెలలకొకసారి రక్తదానం చేయాలని సూచించారు.కార్యక్రమంలో నీడ్స్ సొసైటీ ప్రెసిడెంట్ గూడూరు శ్రీధర్, జనరల్ సెక్రటరీ యం.శ్రీనివాసరావు, గులాం రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఏటి అగ్రహారం రోడ్డు విస్తరణ వేగవంతం చేయాలి..

ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు తెలిపారు. శుక్రవారం మేయర్ నగరంలో ఏటి అగ్రహారంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఏ.టి అగ్రహారం ప్రధాన రహదారిని చుట్టుగుంట సెంటర్ నుండి ఏ.టి అగ్రహారం జీరో లైన్ వరకు 80 అడుగుల రోడ్డుగా రూ.4 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని మేయర్ తెలిపారు. అంతేకాక ఎటి అగ్రహారం 4వ లైన్ 60 అడుగులుగా విస్తరించటానికి కూడా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు అందుగుల సంతోష్, అచ్చాల వెంకటరెడ్డి, అడక పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో అవకతవకలు లేకుండా చూడాలి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు


మాట్లాడుతున్న కలెక్టర్

ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరుగకుండా రైతులకు మేలు జరిగేలా వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్. శివరామకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సలహా మండలి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 150 రైతు భరోసా కేంద్రాలలో 60 ధాన్యం సేకరణ క్లస్టర్లను ఏర్పాటు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే రైతు భరోసా కేంద్రాలలో రబీ సీజన్‌కు ముందస్తుగా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. రబీలో ఈ పంట నమోదులో ఎటువంటి పొరపాట్లు జరుగకూడదని హెచ్చరించారు. సామాజిక తనిఖీలో వచ్చిన ఫిర్యాదులను అనుసరించి వ్యవసాయ శాఖాధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి నున్నా వెంకటేశ్వర్లు గత మాసంలో జరిగిన సమావేశంలోని అంశాలపై తీసుకున్న చర్యల గురించి వివరించారు. మిరప పంటను వర్షాధారం నుండి నీటి పారుదల పంటగా మార్చడానికి ప్రభుత్వానికి ప్రతిపాదన జిల్లా కలెక్టర్ వారి ద్వారా పంపించడం జరిగిందని తెలిపారు. 29వ తేదీన పంట నష్ట పరిహారానికి సంబంధించి బకాయిలను, సున్నా వడ్డీ పంట ఋణాల క్లైయిమ్ (రబీ 2020-21 మరియు ఖరీఫ్ 2021) లను నేరుగా రైతుల ఖాతాల్లోకి సిఎం జమ చేస్తారన్నారు. సమావేశం ప్రారంభంలో ఏపీసిఎన్ఎఫ్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి ప్రకృతి వ్యవసాయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జేసీ జి. రాజ కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, ఉద్యాన శాఖ అధికారి సుజాత, ఏపిఎంఐపి పీడీ వజ్రశ్రీ, సెరీకల్చర్ ఏ.డి శశికళ, ఇరిగేషన్ ఎస్.ఇ ఉమామహేశ్వరరావు, ఎల్‌డిఎం రాంబాబు, పౌర సరఫరాల సంస్థ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ రాష్ట్ర మహాసభ జయప్రదం చేయండి

ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరులో ఈనెల 25, 26, 27 తేదీల్లో నిర్వహిస్తున్న ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 10వ మహాసభలను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ, మహాసభల ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. శుక్రవారం బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మహాసభల పోస్టర్‌ను యూనియన్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళలు, శిశువులకు పౌష్టికాహారం అందించటంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయన్నారు. 20 ఏళ్లకుపైగా సర్వీసు ఉన్న వారికి సైతం ఇప్పటికీ రూ.11500కి మంచి వేతనాలు రావట్లేదని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవన్నారు. ప్రతి ఏటా ఐసిడిఎస్‌కు నిధులు కుదిస్తూ ఈ వ్యవస్థను నిర్వీర్యం చేయటానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నా యన్నారు. రాబోయే కాలంలో అంగన్‌వాడీ కేంద్రాల పరిరక్షకు, అంగన్‌వాడీ వర్కర్ల హక్కుల సాధనకు మహాసభలో కార్యాచరణ రూపొందిం చటం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు మహాసభల విజయంతానికి సహకరించాలని కోరారు. యూనియన్ జిల్లా కార్యదర్శి దీప్తి మనోజ మాట్లాడుతూ ఈ మహాసభలకు జాతీయ కార్యదర్శి వరలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ, పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. మహాసభల రెండో రోజు సాయంత్రం 4 గంటలకు రెవెన్యూ కళ్యాణ మండపం నుండి వెంకటేశ్వరా విజ్ఞాన మందిరం వరకూ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ర్యాలీలో అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంకీర్తన, మరియమ్మ, మార్తమ్మ, ప్రమీలా, జి.రమణ పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

ప్రజాశక్తి-గుంటూరు


యుపిహెచ్‌సి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్, ఎమ్మెల్యే సుచరిత తదితరులు

విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని జిల్లా కల్లెకర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గుంటూరు అర్బన్ పరిధిలోని స్వర్ణాంధ్రనగర్, జన్మభూమి కాలనీలో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్ ప్రారంభోత్సవం, ఎస్సీ కమ్యూనిటి హాల్, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు శంఖుస్థాపన కార్యక్రమాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో 49 అర్బన్ హెల్త్ సెంటర్లలో 32 కొత్తవి, 17 రినోవేషన్ పూర్తి చేసుకుంటున్నట్లు తెలిపారు. ఒక్కో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి రూ. 80 లక్షలు కేటాయించిందని, మరో రూ.20 లక్షలతో అర్బన్ హెల్త్ సెంటర్లకు ఆధునిక పరికరాలు అందిస్తుందన్నారు. ఎమ్మెల్యే సుచరిత మాట్లాడుతూ రూ.30లక్షలతో కమ్యునిటీ హాల్‌ను, రూ.67 లక్షలతో సైడ్ డ్రైన్లు, సీసీ రోడ్లు నిర్మించుకోవడం కోసం శంఖుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. మేయర్ మాటాడు తూ గుంటూరు నగరంలో 16 అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేశామని అందులో 13 ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ సుమయాఖాన్, సిఎంఓ అండ్ హెచ్ డాక్టర్ విజయలక్ష్మీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాలీటెక్ ఫెస్ట్‌లో హిందూ కాలేజి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

రీజనల్ పాలిటెక్ ఫెస్ట్- 2022లో హిందూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలోని డిప్లొమా ఫైనల్ ఇయర్ ఈసీఈ విద్యార్థులు పాల్గొని, తృతీయ విజేతగా నిలిచి, రూ.10వేల నగదు బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్నం సుబ్బారావు తెలిపారు.మొత్తం 102 టెక్నికల్ ప్రాజెక్టులు ప్రదర్శనలో పాల్గొనగా, వాటిలో 20 ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక అయ్యాయని, వాటిలో కళాశాల నుండి 6 ప్రాజెక్టులు ఎంపిక కావటం హర్షణీయమని కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రిన్సిపాల్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ వజ్రాల నర్సిరెడ్డి, ఈసీఈ విభాగాధిపతి సిహెచ్.జ్యోతిర్మయి, అధ్యాపకులు భానుప్రియ, శివకుమార్ విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు